# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 265 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 4 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



తీన్మార్

విలేకరులు కావలెను

పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న

తీన్మార్ తెలుగు దిన పత్రిక

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు

జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,

జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు

9177108128, 9966847463


## రాష్ట్రంలో 26 మంది ఐఏఎస్‌ల బదిలీలు

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**




2

## తెలంగాణలో 12 ఎంపీ స్థానాలను బీజేపీవే

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ కుమార్**



2

## స్కూళ్లకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం


**జనవరి 12 నుంచి 17వ తేదీ వరకు సెలవులు**



2

## గృహలక్ష్మి పథకాన్ని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ఈ పథకం స్థానంలో అభయహస్తం పేరుతో రూ. 5 లక్షల ఆర్థిక సాయం**



2



# కేసీఆర్‌కి అన్ని ఆస్తులెక్కడివి

## కేసీఆర్ అక్రమ ఆస్తుల శ్వేత పత్రం విడుదలకు ధైర్యముందా?

- హరీశ్ రావు ఏ శ్రమతో వేల కోట్ల ఆసామి అయ్యాడు
- కేటీఆర్, కవిత, సంతోష్ ల ఆర్థిక స్థితిగతులపై వాస్తవాలు ఏంటి
- మేఘ కృష్ణారెడ్డి మీదుగా పొందిన పర్సెంటీజీల వివరాలేంటి
- అన్నపు రాసులు ఒక చోట- ఆకలి దప్పులు ఒక చోట
- ఇవన్నీ శ్వేత పత్రాల పరిధికి రావా అంటూ మావోయిస్టు లేక కలకలం

2 లో..

# కాంగ్రెస్ హామీల పైన బీఆర్ఎస్ బుక్లెట్ ప్రచురణ

## 420 హామీలు అంటూ ప్రచారం

తెలంగాణ బ్యూరో, జనవరి 03 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిచేందుకు ఇచ్చిన అడ్డగోలు హామీలపైన భారత రాష్ట్ర సమితి ఒక బుక్లెట్ ని ప్రచురించింది. కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం మోసపూరితంగా ఆచరణ సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చి ఈరోజు వాటి అమలుపైన ఆలస్యం చేస్తున్న నేపథ్యంలో ఆ హామీలను కాంగ్రెస్ పార్టీకి

మిగతా 2 లో






## వీఆర్ఏల జీతాలకు రాష్ట్ర ప్రభుత్వం క్లియరెన్స్

**ఏడు నెలల వేతనాల చెల్లింపుకు కలెక్టర్లలకు సీసీఎల్ఏ ఆదేశాలు**

.. వివరాలు 2లో

# రాష్ట్ర సలహా మండలిపై స్పందించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, జనవరి 03 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలో రాష్ట్ర సలహా మండలి ఏర్పాటు చేయనున్నట్లు అందులో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఆకునూరి మురళి, ప్రొఫెసర్లు హరగోపాల్, నాగేశ్వర్‌రావు లకు చోటు ఉంటుందని వస్తున్న వార్తలపై తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. సలహా మండలిపై తనకు ఎలాంటి సమాచారం లేదని ఆర్ఎస్పీ అన్నారు. ఆహ్వానం వచ్చినా సలహా మండలిలో చేరేది లేదు అని తేల్చి చెప్పారు. తాను

మిగతా 2 లో





# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టుటకు ముందుకు వచ్చిన అదానీ గ్రూప్

.. వివరాలు 2లో

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆర్‌బిఐ తెచ్చిన డిజిటల్ రూపాయి

షాపుల్లో ఏది కొన్నా గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం లాంటి యాప్‌ల ద్వారా చెల్లింపులు సాధారణమైపోయాయి. చదువు అంతగా వచ్చినా, రాకున్నా మొబైల్ ఫోన్‌లో మాట్లాడినంత తేలిగ్గా ఆన్‌లైన్ పేమెంట్ చేయడం కూడా జనం అలవాటు చేసుకున్నారు. క్యూ ఆర్ కోడ్ అట్ట లేని చిన్న బేరగాడు కూడా కనబడడు. మెట్రో రైలు స్టేషన్లలో మూత్రశాలల వద్ద రూ. 2 ఇవ్వడానికి అక్కడున్న చుక్కల చతురస్రం పనికొస్తోంది. మార్కెట్లలో డొనేషన్లు సేకరించే వాళ్లు కూడా రేకు డబ్బాలపై క్విక్ రెస్పాన్స్ కోడ్ ని అతికేస్తున్నారు. స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే జేబులో పర్సు ఖాళీ ఉన్నా, అసలు లేకున్నా నష్టం లేదు. ఇక డెబిట్, క్రెడిట్ కార్డులు కూడా నెంబర్లకే పరిమితమైపోయాయి. గూగుల్ పే 2010లో ఈ రంగంలోకి దిగి దేశీయ బిల్లు చెల్లింపుల చక్రాన్ని ఇలా తిప్పేసింది. అదే సంవత్సరం మొదలైన పేటి ఎం, 2015లో ప్రవేశించిన ఫోన్ పే ఒకదానికొకటి పోటీ పడుతూ లేస్తూ ఫోన్ పే ఇప్పుడు అగ్రస్థానంలో ఉంది. 2022 – 23 లో ఫోన్ పే ఆదాయం రూ. 2914 కోట్లు. ఒకే సంవత్సరంలోనే దాని లాభం 77% పెరిగింది. మార్కెట్‌లో 47% భాగస్వామ్యం దీనికే చెందుతుంది. 28 కోట్ల మంది వాడుతుండగా ఏడాదికి 10 కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయి. వీటిపై వచ్చే కమీషనే దీని ప్రధాన ఆదాయ వనరుగా చెప్పుకోవాలి. ఫోన్ రీ ఛార్జ్ ఒక్కింటికి రూ. 2 కమీషన్ రూపంలో లభిస్తాయి. బీమా ప్రీమియం, గ్యాస్ బుకింగ్, ఫాస్టాగ్ రీఛార్జ్, కరెంటు బిల్లు, బ్రాడ్ బ్యాండ్ రుసుము ఇలా ఎన్నో ఆర్జిత సేవల ద్వారా వీటికి వచ్చే రాబడి కూడా ఎక్కువే. ఇన్నాళ్లకు ఇలాంటి ఎలక్ట్రానిక్ చెల్లింపుల విధానంపై రిజర్వ్ బ్యాంకు కన్నుపడింది.

2 ఆగస్టు 2021న ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రవేశపెట్టబడిన డిజిటల్ కరెన్సీ 1 నవంబర్ 2022 నుండి మార్కెట్ లావాదేవీలను ఆరంభించింది. నెల తరువాత ప్రయోగాత్మకంగా, దశల వారీగా ఆర్‌బిఐ డిజిటల్ కరెన్సీ వాడకాన్ని విస్తరిస్తోంది. ఎస్‌బిఐతో పాటు మరో నాలుగు ప్రైవేటు బ్యాంకుల ద్వారా మొదటి దశ పైలెట్ ప్రాజెక్టుగా.. ఆ తర్వాత రెండో దశలో మరో నాలుగు బ్యాంకులను చేర్చింది. ఇంకా పైలెట్ స్థాయిలోనే వున్న డిజిటల్ ఇండియన్ కరెన్సీ దేశంలోని 14 బ్యాంకుల్లో చలామణిలో వుంది. వీటిలో 5 ప్రభుత్వ రంగ బ్యాంకులున్నాయి. నేడు కొన్ని నగరాల వినియోగదారుల అవసరాలు తీర్చే దశకు చేరుకుంది. ప్రస్తుతం ఈ సౌకర్యం గల ప్రధాన నగరాల్లో హైదరాబాద్ కూడా వుంది. మీ బ్యాంకుల యాప్ ద్వారా డిజిటల్ కరెన్సీని వాడుకొమ్మని ఈ మధ్య తెలుగు పత్రికల్లో ఆర్‌బిఐ ప్రకటనలు ఇస్తోంది. ఇప్పటికే వున్న ప్రైవేట్ ఆన్‌లైన్ చెల్లింపుల యాప్‌లకు తోడుగా ప్రభుత్వ నిర్వహణలో నడిచే ధన మార్పిడి ద్వారం తెరుచుకోవడం ఆర్‌బిఐ చరిత్రలో విశేషమే. కాగితపు నోట్లు ముద్రించే ఆ బ్యాంక్ ఇప్పుడు ఎలక్ట్రానిక్ నోట్ల పంపిణీ చేస్తోంది. మొబైల్ తెరపై ఇవి ఆర్‌బిఐ గవర్నర్ హామీ సంతకంతో కరెన్సీ నోట్ల రూపంలో కనబడతాయి. రూ. 2000, 500, 200, 100, 50, 20, 10, 5, 2 డినామినేషన్లతో పాటు రూపాయి, అర్ధ రూపాయి నాణేలు కూడా వున్నాయి. బ్యాంకుకు వెళ్లి లేదా ఎటిఎం ద్వారా డబ్బులు డ్రా చేసుకున్నట్లు మన ఖాతాలో వున్న సొమ్ములోంచి అవసరమైన నోట్ల బొమ్మలను ముందుగా డిజిటల్ రూపీ వాలెట్ లోకి లోడ్ చేయాలి. మొబైల్ వాలెట్ లోని డిజిటల్ నోట్ల ద్వారానే జమలు, చెల్లింపులు జరుగుతాయి. నోట్లను తిరిగి బ్యాంకు ఖాతాలోకి బదిలీ చేసే రిడీమ్ సదుపాయం కూడా ఉంది. నోట్ల బొమ్మల పైన వాలెట్‌లో ఏ నోట్లు ఎన్ని ఉన్నాయో తెలిపే సంఖ్య వుంటుంది. చెల్లింపులు చేస్తే ఆ నంబర్ తగ్గుతుంది. జమ చేస్తే పెరుగుతుంది. గూగుల్ పే లాంటి ఇతర యాప్‌ల ద్వారా డైరెక్టుగా బ్యాంకు ఖాతా నుంచి చెల్లింపులు జరిగితే ఆర్‌బిఐ డిజిటల్ రూపీ విధానంలో కేవలం వాలెట్ ద్వారా జరుగుతాయి. బ్యాంకుకు ఈ లావాదేవీలతో ఎలాంటి సంబంధం ఉండదు. బ్యాలెన్స్ పెరిగినా తగ్గినా వాలెట్‌లో మాత్రమే మారుతుంది. మొబైల్ నంబర్‌కు గాని, క్యూ ఆర్ కోడ్ ద్వారా గాని చెల్లింపు చేయాలనుకున్నప్పుడు వాలెట్‌లో జమ అయి ఉన్న నోట్లలోంచి అవసరమున్న డినామినేషన్‌ను ఎంచుకోవాలి. 45 గ్రాముల కొత్తిమీర కట్టకు రూ. 19.65 పై. బిల్లు వచ్చినా నేరుగా పేమెంట్ చేసే అవకాశం ఇతర యాప్‌లు ఇస్తున్నప్పుడు ఇందులో డిజిటల్ రూపీలను ఎంపిక చేసుకొని పేమెంట్ చెయ్యాలి. క్యూ ఆర్ కోడ్‌పై చెల్లింపు చేసినా నోట్ల ఎంపిక తప్పదు. పైన పేర్కొన్నట్లు రూ. 19.65 పై. చెల్లించాలనుకుంటే రూ. 20 ని ఎంపిక చేసుకొని చిల్లర వదులుకోవాలి. ఎవరికైనా మొబైల్ యాప్ ద్వారా రూ. 50 వేలు ట్రాన్స్‌ఫర్ చేయాలంటే ఆ సంఖ్యను పే కాలమ్‌లో మార్చితే సరిపోతుంది. డిజిటల్ రూపీ యాప్ లోనైతే ముందు బ్యాంక్ బ్యాలెన్సు నుండి రూ. 2 వేల డినామినేషన్ బొమ్మను 25 సార్లు స్వైప్ చేస్తూ వాలెట్‌లో వాటిని పెంచుకోవాలి. ఆ తర్వాత పే చేసే నంబర్ ఎంచుకొని వాటిని అందులోకి లోడ్ చేయాలి. ఇదంతా అనవసర శ్రమతో కూడుకున్న పని. దేశీయ కరెన్సీ ముద్రణ బాధ్యత మోస్తున్నందువల్ల ఆర్‌బిఐ మనీ ట్రాన్స్‌ఫర్ యాప్‌లో కూడా రూపాయిల బొమ్మలుంచడం వల్ల కస్టమర్లకు అదనంగా ఒనగూడే ప్రయోజనం ఏమీ లేదు. పైగా సైబర్ మోసాల ద్వారా వాలెట్‌లోని సొమ్ము మాయమైతే బ్యాంకుకు ఎలాంటి ఫిర్యాదు చేసే అవకాశం లేదు. కస్టమర్లు వాలెట్‌లోకి మార్చుకున్న డబ్బు ఆ ఖాతా డిపాజిట్ లోంచి తగ్గిపోవడం వల్ల రానురాను వాడకందార్లు పెరిగిన కొద్దీ బ్యాంక్ డిపాజిట్లు తగ్గిపోయే అవకాశముంది. అదే గూగుల్ పే లాంటిదైతే పేమెంట్ డైరెక్టుగా బ్యాంక్ బ్యాలెన్స్ లోంచి చేయడం వల్ల అప్పటిదాకా సొమ్ము బ్యాంకులోని వుంటుంది. ఖాతాదారుకు దినవారీ వడ్డీ కూడా వస్తుంది. ఇలా ఆర్‌బిఐ సృష్టించిన డిజిటల్ రూపీ వల్ల కొన్ని కొత్త చిక్కులు వచ్చే అవకాశముంది. ప్రస్తుతం ఈ పథకం పైలెట్ రూపంలోనే ఉన్నందువల్ల వాడకం సమస్యలకు తీర్చే మార్గాలు రావచ్చు. మిగతా యాప్ ల మాదిరే ఆదాయాన్ని ఆశిస్తే ఇందులో చాలా మార్పుల అవసరం వుంది. ప్రభుత్వ రంగ బ్యాంకు ఖాతాదారులనైనా రాబో యే రోజుల్లో తమ వైపు తిప్పుకోవడంలో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ రూపీ ఎంత విజయం సాధిస్తుందో చూడాలి. ఇది వాడకందారులకు అదనపు శ్రమగానే భావించాలి. 45 గ్రాముల కొత్తిమీర కట్టకు రూ. 19.65 పై. బిల్లు వచ్చినా నేరుగా పేమెంట్ చేసే అవకాశం ఇతర యాప్‌లు ఇస్తున్నప్పుడు ఇందులో డిజిటల్ రూపీలను ఎంపిక చేసుకొని పేమెంట్ చెయ్యాలి.

# ప్రతి గడపకు అభయా హస్తం గ్యారెంటీలను చేరావేస్తాం

**– ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



ఆలేరు, జనవరి 03(తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభయా హస్తం గ్యారెంటీలను ప్రతి గడపకు చేర్చలనే లక్ష్యంతో ఈ ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని షారాజీపేట, టంగుటూరు గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. ముందుగా అభయా హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. అనంతరం ప్రజల వద్ద నుండి దరఖాస్తుల సేకరించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీపీ గంధమల అశోక్, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అనురాధ, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీవో సలీం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క సామాన్యునికి ప్రభుత్వ పథకాలు

**– దుప్పల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం**
**– కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ మహదేవన్ గౌడ్**





దేవరకద్ర ప్రతినిధి, జనవరి 03(తీన్మార్ న్యూస్): అర్హులైన ప్రతి ఒక్క సామాన్యునికి ప్రభుత్వ పథకాలు అందలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మహదేవన్ గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం దుప్పల్లి గ్రామంలోని ప్రజాపాలన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున్ ఎంపీడీఓ నాగేందర్ మండల అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగన్న, ఉపాధ్యక్షులు కృష్ణ, బక్షి హనుమాన్ రావు,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సి.శేఖర్, మల్లెపల్లి రాజావర్ధన్ రెడ్డి, గొల్ల రాజు, ఎండి నజీర్, ఖాజమైనొద్దీన్, చీర్ల లక్ష్మన్న, మహేందర్, కే రాములు, అక్కల నరేందర్ గౌడ్, మైబు రెడ్డి, గడ్డం గోపాల్, అనంతరాములు గౌడ్, కృష్ణ, ఉద్దోతుల కురుమన్న, వెంకటన్న, మేస్త్రి అంజి, మధు, అంజి, గ్రామ సర్పంచ్ శివశంకర్ ఉప సర్పంచ్ మనివర్ధన్, గ్రామ పంచాయతీ సెక్రటరీ రాంచరణ్, లక్ష్మీనారాయణ, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తు స్వీకరణ పరిశీలన

**– పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**




నేరేడుచర్ల, జనవరి 03(తీన్మార్ న్యూస్): ప్రజాపాలన కార్యక్రమం లో ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన నాలుగు రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో సుమారుగా 1, 72,000 వేల దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 11 వార్డు గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని ప్రజల నుండి స్పందన కనిపిస్తుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ సభ జరుగు ప్రాంతాలలో దరఖాస్తులు




అందజేయలేని వారు మరుసటి రోజు అందజేయవచ్చని అలాగే రేషన్ కార్డు లేని వారు కూడా తమ దరఖాస్తులను అందజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. నమోదు చేస్తున్న పేర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరు ఆందోళన చందనవసరం లేదని ప్రతి ఒక్కరికి దరఖాస్తు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు 11వ వార్డ్ కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్, నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# అక్రమార్కుల భరతం పట్టడం ఖాయం

**– ప్రజా పాలనలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



పెబ్బేరు, జనవరి 03(తీన్మార్ న్యూస్): పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరి భరతం పట్టడం ఖాయమని, దోసుకొని దాసుకున్న సొమ్మును తప్పకుండా రికవరీ చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలం వై శాఖపురం, రంగాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గత 10 ఏళ్ల కాలంలో వనపర్తి మంత్రిగా చలామణి అయిన నాయకుడు పెబ్బేరు మండలంలోని దేవాలయ భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేసుకున్నారని, నేటి ఇందిరమ్మ రాజ్యంలో భూ కబ్జాలకు పాల్పడిన ప్రతి ఒక్కరి నుంచి కచ్చితంగా రికవరీ చేస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ గ్రామం నుంచి వేల సంఖ్యలో దరఖాస్తులు అందుతున్నాయని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి కచ్చితంగా ప్రభుత్వ సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు అందిన వంద రోజుల్లో ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయి అందుకు సంబంధించి వారికి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక యూనిక్ కోడ్ ను క్రియేట్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ యూనిక్ కోడ్ తో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క లబ్ధిదారుడి వివరాలు పొందుపరచబడి ఉంటాయని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతుందని ఎవరు కూడా అధైర్య పడకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శాగాపురం గ్రామ సర్పంచ్ రవికుమార్, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు పద్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, గ్రామ అధ్యక్షులు పుట్ట తిరుపతయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ ఎంపీపీ వెంకటరమణ, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, ప్రత్యేక అధికారి మేఘారెడ్డి, తాసిల్దార్ లక్ష్మి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, నాయకులు రామచంద్రారెడ్డి, ధర్మ రెడ్డి భరత్ కుమార్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు బాలస్వామి, మాజీ సర్పంచ్ హనుమన్న, గొడుగుఎల్ల స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న నాయకులు



రాజాపేట, జనవరి 03(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, కుర్రారం గ్రామానికి చెందిన రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పాండవుల భాను ప్రకాష్ గౌడ్ కుమారుని నిశ్చితార్థ వేడుకలు రాయగిరి సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు హాజరై త్వరలో ఏకం కాబోతున్న నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ బిర్లా ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, ఎడ్ల బాలలక్ష్మి, జాల సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, సట్టు తిరుమలేష్, ప్రమోద్ సింగ్, పాకాల క్రిస్టోఫర్, టీజేయు జర్నలిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్ ఎండి. యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు అభ్యాస్ హై స్కూల్ నందు వేడుకలు



నేరేడుచర్ల, జనవరి 03(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని అభ్యాస్ హైస్కూల్ నందు సావిత్రిబాయి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీలం సీతారాం రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి యొక్క కీర్తిని గురించి వివరించారు. సావిత్రిబాయి భారతదేశం మొదటి ఉపాధ్యాయురాలుగా కీర్తి ప్రతిష్టల సంపాదించడం జరిగిందన్నారు. అనగారిన జీవితాల్లో ఆశాజ్యోతి ని నింపినటువంటి గొప్ప ఉపాధ్యాయినిగా పేరు ప్రతిష్టలు సంపాదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శీలం లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శీలం సీతారామరెడ్డి, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



పాలకవీడు, జనవరి 03(తీన్మార్ న్యూస్): పాలకీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో టిఎస్ యూటిఎఫ్ వాల్ క్యాలెండర్ ను జిల్లా అడిట్ కమిటీ కన్వీనర్ నల్లపు సాంబయ్య ఆవిష్కరణ చేశారు. అదే విధంగా జనవరి 7న జరిగే జిల్లా విస్తృత స్థాయి కమిటీ సమావేశంకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనయ్య, ఉపాధ్యాయులు రమాదేవి, వరప్రసాద్, ఉపేందర్, నవీన్, నాగార్జున, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అనుమాన స్థితిలో వృద్ధురాలు మృతి



నేరేడుచర్ల,జనవరి 03(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం, తెలగ రామయ్యగూడెంలో సోమగాని లీలమ్మ(80) అనే వృద్ధురాలు బుధవారం ఉదయం తన ఇంటిలో అనుమానాస్పదంగా మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ పి.పరమేష్ తెలిపారు. ఈ ఘటన పై ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# మానసిక దివ్యాంగులకు నగదు మరియు పండ్లు పంపిణీ



మామనూర్, జనవరి 03 (తీన్మార్ న్యూస్): నాలుగో బెటాలియన్ "ఇ" కంపెనీ అన్యువల్ రిప్రెషర్ కోర్సులో భాగంగా కమాండెంట్ డి .శివప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రం బెటాలియన్ అధికారులు మరియు సిబ్బంది సందర్శించారు. ఈ సందర్భంగా మానసిక దివ్యాంగులకు పండ్లు మరియు నగదు 22,000/ – రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు జయరాం, రాంబాబు, వేణుగోపాల్ రెడ్డి, ఆర్ ఐ చంద్రన్న, ఆర్ఎస్ఐ మనోజ్, మహేష్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– వార్డు సభ్యులు నోముల ప్రవీణ్ కుమార్**



రామన్నపేట, జనవరి 03(తీన్మార్ న్యూస్): ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మెరుగైన పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నీర్నేముల వార్డు సభ్యులు నోముల ప్రవీణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని, అభయ హస్తం 5 గ్యారెంటీ పథకాలను పొందాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి పేద వానికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందితాయని ఆయన తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ఈనెల 6 వరకు ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారంటీ పథకాలను అందించడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి విజయవంతంగా ముందుకు పోతుందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బోగారం ఎంపీటీసీ గోగు పద్మ

**- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వేముల**



రామన్నపేట, జనవరి 03(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరు గ్యారెంటీలను తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్విజయంగా అమలు చేస్తుండడంతో ఆకర్షితులై మండలంలోని భోగారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం కండువా కప్పి గోగు పద్మ సత్యము కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి కలిసికట్టుగా పనిచేస్తూ రామన్న పేట అభివృద్ధికి దోహదపడాలని ఆయన సందర్భంగా సూచించారు. గోగు పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల అమలు చేయడం అభినం దనీయమని వీటన్నిటిని అర్హులైన ప్రజలందరికీ చేర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, దుబ్బాక ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్రరావు, నాయకులు జేల్లా వెంకటేష్ తదితరులున్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



రామన్నపేట, జనవరి 03(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల ప్రధాన కార్యదర్శి జనపాల కిషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి రోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించాలని ప్రభుత్వాలను కోరారు. సావిత్రిబాయి పూలే కులమతాలకతీతంగా బాలికల విద్యా కోసం జ్యోతిరావు పూలే గారి సహకారంతో పాఠశాలను స్థాపించి వారి విద్యాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమలో మండల ప్రధాన కార్యదర్శి జానపాల కిషన్, టీ యస్ యు టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్, సోషల్ మీడియా కన్వీనర్ సిల్వర్ అనిల్ కుమార్, టి యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయ్యాల బిక్షమయ్య, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, సుదర్శన్ రెడ్డి, విజయ, జారిన, చైతన్య, సైదులు మండల నాయకులు చిన్న నర్సింహా, కట్ట కృష్ణ, యండీ. నజీబ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి గొర్ల పాకలో దూరి 16 గొర్రెలు హతం

**- శునకాల చేసినట్లు అనుమానం**
**- చర్యలు చేపట్టకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు**
**- 3లక్షల నష్టం వాటిల్లడంతో ప్రభుత్వం ఆదుకోవాలంటూ కుటుంబ సభ్యులు**



రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, జనవరి 03(తీన్మార్ న్యూస్): జిల్లాలోని ముస్తాబాద్ మండలంలో గొర్ల మందపై తెల్లవారుజామున కుక్కలు దాడి చేయగా పది గోర్లు మృత్యువాత పడ్డాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబాద్ మండలం, పోతుగల్ గ్రామానికి చెందిన గంగల ఐలయ్య అనే గొర్ల కాపరి ఇంటి ముందున్న మందపై తెల్లవారుజామున ఇంటి యజమాని లేచి చూసేసరికి మందపై శూనకాలు దాడి చేయగా దాడిలో 16 గోర్లు మృత్యు వాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.హొ సుమారు మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. గ్రామాలల్లో శూనకాలు స్వైర విహారం చేస్తున్న గ్రామ పంచాయితీ లు, సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామాల లో శూనకాల ను నిర్మూలించే బాధ్యత గ్రామ పంచాయతీ పైనే వున్నదని స్పష్టంగా గ్రామస్తులు ప్రశ్నినిస్తున్నారు. కటిక పేద కుటుంబంలో జీవిస్తున్న కుటుంబ సభ్యులు గొర్లె జీవనోపాధిగా జీవనం కొనసాగి స్తున్నారని ఇలా అకస్మాత్తుగా శూనకాలు దాడి చేయగా మూడు లక్షల రూపాయల నష్టపరిహారం వాటిల్లడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి స్వైర విహారం చేస్తున్న శూనకాలను ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. అదేవిధంగా బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# అందరికీ విద్య అందేలా సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

**సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్**



మహబూబాబాద్, జనవరి 03 (తీన్మార్ న్యూస్): సమాజంలో ఉన్న అసమానతలు, కుల, మత, లింగ వివక్షతను రూపుమాపడం కోసం అందరికీ విద్య అందేలా చేసిన విజ్ఞానజ్యోతి సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. సావిత్రీబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బుధవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సావిత్రీబాయి చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలలో తస్లీమా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.

మా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలలో పాల్గొన్నారు. కళాశాలలో మహిళా ఉపాధ్యాయు లను శాలువాలతో తస్లీమా సన్మానించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే తన జీవితాన్ని త్యాగం చేసి విద్య బోధనకు అంకితం చేశారని, సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని తస్లీమా కొనియాడారు, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అని, ఆడపిల్లలు ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యను అభ్యాసించాలని తస్లీమా అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, మహిళలు, కళాశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్య స్ఫూర్తి సావిత్రీబాయి పూలే





రామన్నపేట, జనవరి 03(తీన్మార్ న్యూస్): మండలంలోని కక్కిరేణి గ్రామంలో మహిళల కు చదువు నేర్పిన మొదటి గురువు సావిత్రిబాయి పూలే 193 వ జయంతి కార్యక్రమంను ప్రాథమిక పాఠశాలలో, మరియు ఎర్రగడ్డ సెంటర్లో మహిళలతో ఘనంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఏ.కనకసేన మాట్లాడుతూ విద్య ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను చదును చేయాలని, 18వ శతాబ్దంలోనే మహాత్మ జ్యోతి రావుపూలే, సావిత్రీబాయి పూలే దంపతులు మొక్కవోని దీక్ష వల్ల అప్పటి సమాజంలో హీన స్థితిలో ఉన్న స్త్రీల జీవితాలకు అండ దొరికిందనీ. సమాజంలో ఉన్న రుగ్మతలను నువ్వు కూడా రూపు మాపడానికి విశేష కృషి చేసిన తన భర్త జ్యోతిబా పూలే ప్రోత్సాహంతో స్వయంగా చదువుకున్న సావిత్రీబాయి దేశంలో మహిళా విద్యకు దారిదీపమై చైతన్య వెలుగులు నింపారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, గణేష్, యోగితా బాలీ, భార్గవి సామాజిక కార్యకర్త వేముల సైదులు, ఈదులకంటి శివకుమార్, నిమ్మనగోటి సైదులు, గ్రామ మహిళలు దుర్గమ్మ, పద్మ, అండాలు, లక్ష్మీ వసంత, దేవయాని, అనసూర్య, సుభద్ర, ధనమ్మ, నరసమ్మ, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విచారణ విషయంలో పారదర్శకంగా పని చేయాలి

**- బాధితులకు భరోసా కలిగే విధంగా స్పందించాలి**
**- ప్రలోభాలకు,ఒత్తిడులకు లొంగకుండా దర్యాప్తు చెయ్యాలి**
**- అందరు కలిసికట్టుగా పని చేసి గంజాయి రహిత జిల్లాగా మార్చాలి**
**- భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ నూతనోత్సాహం ముందుకు సాగాలి**
**- శాంతి భద్రతల పరిరక్షణలో విజుబుల్ పోలీసింగ్ కీలకం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, జనవరి 03(తీన్మార్ న్యూస్): జిల్లా పోలీస్ అధికారులతో బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించి గత సంవత్సరాలలో నమోదైన వివిధ రకాల నేరాలకు సంబంధించిన విషయాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. పెండింగ్లో ఉన్న కేసులకు సంబందించిన స్థితిగతు లను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, కేసులు పెండింగ్ లో లేకుండా వేగంగా నాణ్యమైన దర్యాప్తును పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. కేసుల యొక్క విచారణ విషయంలో పారదర్శకంగా పనిచేస్తూ బాధితులకు భరోసా కలిగే విధంగా స్పందించాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది భవిష్యత్తు లో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ నూతనో త్సాహంతో ముందుకు సాగుతూ ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విజుబుల్ పోలిసింగ్ కీలకం, విజుబుల్ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు, పెట్రో కార్, బ్లూ కోల్ట్ సిబ్బంది తరచు గ్రామాలను పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలన్నారు. గత సంవత్సరంలో మహిళా రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతూ అభయ అప్,బస్ లో భరోసా ,ఆపరేషన్ జ్వాల కార్యక్రమాలు పకడ్బంది గా అమలు చేయాలన్నారు. జిలాల్లో కొత్తగా వచ్చిన ప్యాసింజర్ వాహనాలను గుర్తించి అభయ యాప్ పకడ్బందిగా అమలు చేయాలని, బస్ లో భరోసా కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్ లలో సీసీ కెమెరాలతో పాటుగా షీ టీమ్ నెంబర్ తో ఉన్న పోస్టర్ విజుబుల్ ఉ ండేలా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో మాధకద్రవ్యాలను నిర్మూలిం చడమే లక్ష్యంగా ప్రతి ఒక్క అధికారి పని చేస్తూ గంజాయి రహిత జిల్లాగా మార్చలని ,యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి విద్యార్థినీ, విద్యార్థుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ క్లబ్స్ పక్కాగా అమలు చేసి మాధకద్రవ్యాల వల్ల కలుగు అనార్థాల పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయలన్నరు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు తగు చర్యలు తీసుకోవడం పాటు రోడ్డు ప్రమాదాలపై లోటు విశ్లేషణ చేసిన నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచరి, రవికుమార్, సిఐ లు, ఎస్ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే

**-బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల మహేష్**



ఇబ్రహీంపట్నం, జనవరి 03 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల మహేష్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కానుగుల మహేష్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి, బ్రాహ్మణిజాని కి, మనస్మృతికి, వ్యతిరేకంగా పోరాడి బడుగు, బలహీన, దళిత వర్గాల మహిళల కోసం పాఠశాల ఏర్పాటు చేసి విద్యను అందించిన మొట్ట మొదటి భారతీయ మహిళ యోధురాలు సావిత్రిబాయి పూలే కుల, మత, ప్రాంతం, వర్ణం, బేధం వివక్షకు, పితృసామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల హక్కుల కోసం పోరాటం చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే పోరాటం మనకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె జీవితాన్ని నేటి యువతకు రేపటి సమాజానికి తెలియజేయాల్సినటువంటి బాధ్యత మన అందరి మీద ఉన్నదని తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భర్తకి రాజు, కట్ట గణేష్, నోముల వార్డ్ మెంబర్ చింతకింది విరేష్, నిట్టు మహేష్, గరిగే శేఖర్, బసవపురం పరమేష్, కృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ, నాయకులు, ఉ పాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి శిఖర కలాష ప్రతిష్టాపనోత్సవం





జవహర్ నగర్, జనవరి 03(తీన్మార్ ప్రతినిధి): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సంతోష్ నగర్ లో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఎంతో మహిమగల అమ్మవారి గుడిలో శిఖరకళాశా మహోత్సవం ఎంతో అంగరంగ వైభవంగా సాగింది.

అనంతరం కలశ మహోత్సవం ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ శారదా మనోధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశా ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అది మహాభాగ్యంగా భావిస్తున్నానని చెప్పారు. అనంతరం పలు హోమాలు పూజా కార్యక్రమంలో పాల్గొని కళాశా మహోత్సవం పూర్తి చేశారు. కలషా కోసం విరాళాలు ఇచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, శ్రీహరి, శ్రీనివాస్, l జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టిమర్రి వైన్ షాప్ లో భారీ చోరీ

**- చోరీ జరిగిన వైన్స్ షాప్ పరిశీలిస్తున్న ఏసీపి శివరాం రెడ్డి,సిఐ బృందం**




రాజాపేట, జనవరి 03(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, పొట్టిమర్రి కూడలి వద్ద ఉన్న అరుణాచలం వైన్స్ లో నగదు, మద్యం చోరీ అయినట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం వైన్స్ యాజ మాన్యం తరపున మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుధాకర్ రెడ్డి వివరాలు తెలిపారు. మంగళవారం రాత్రి 10 గంటలకు ఎప్పటిలాగే మద్యం దుకాణాన్ని మూసివేయగా బుధవారం ఉదయం షట్టర్ పగులగొట్టిన విషయాన్ని గమనించిన మాధవరెడ్డి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.మద్యం బాటిల్లు నగదు మొత్తం విలువ రూ. 4,21,000/- రూపాయలు ఉంటాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.



చోరీ జరిగిన మద్యం షాపును యాదగిరిగుట్ట ఏసిపి శివరాం రెడ్డి, యాదగిరిగుట్ట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి పరిశీలించారు. ప్రత్యేక క్లూస్ టీం బృందం, డాగ్ స్పేడ్ బృందం కీలక ఆధారాలు సేకరించారు. వైన్స్ వద్ద ఏర్పాటుచేసిన సిసి. ఫుటేజీని ఎస్సై సుధాకర్ రెడ్డి పోలీస్ బృందం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి చెప్పారు. త్వరలో కేసును చేదించను న్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ బృందం పాల్గొన్నారు.



# ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్

రామన్నపేట, జనవరి 03(తీన్మార్ న్యూస్): మండలంలోని నీర్నేముల గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామన్నపేట జెడ్పీటీసీ సభ్యురాలు పున్న లక్ష్మి జగన్మోహన్ హాజరై స్థానిక సర్పంచ్ ముత్యాల సుజాత రవి, వైస్ఎంపిపి నాగటి ఉపేందర్ లతో కలిసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు సన్నాహకమైందని గెలిచిన వారం రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదవారి ఆరోగ్యానికి 10 లక్షల రూపాయల భీమా పథకాన్ని ప్రారంభించి నేడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేయడం ప్రజలపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రేమను చూపుతున్నాయని గుర్తు చేశారు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను పక్షపాతం లేకుండా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి



ఒక్కరికి అందేలా కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రమణి ప్రభుత్వ సందేశాన్ని చదివి వినిపించారు కార్యక్రమంలో రామన్నపేట మండల పరిషత్తు అభివృద్ధి అధికారి గాదే జలందర్ రెడ్డి, ఎంపిఓ అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎదుగాని ఉపేందర్, ఉప సర్పంచ్ చల్ల అనిత సత్యప్రకాశ్, వార్డు సభ్యులు చలమల్ల గోవర్ధన్, నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, చిప్పలపల్లి సత్తయ్య, మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

తుర్కపల్లి, జనవరి 03(తీన్మార్ న్యూస్): మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పబ్బోజు చంద్రమౌళి చారి అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి మిత్రులు అందరూ కలిసి 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, మాజీ సర్పంచులు వంగ రాజిరెడ్డి, అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, దొనికెన వెంకటేష్, వంగ దయాకర్ రెడ్డి, వేలిదే కనకరాజు, బచ్చు నాగరాజు, ఆరే నరసింహులు, వడ్లబాల్ లింగం, తుర్కపల్లి



చారి,గౌండ్ల సంతు, దుర్గయ్య, బాలకృష్ణ, వట్టిపల్లి కృష్ణ, కావలి రమేష్, కిషన్, హుస్సేన్, రత్నాల వెంకటేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# హోదాను తగ్గించి... అతి సామాన్యుడిగా ఎంఎల్ఏ వేముల





నకిరేకల్ ప్రతినిధి, జనవరి 03(తీన్మార్ న్యూస్): నియోజకవర్గ కేంద్రంలో మరోసారి తన హూందతనాన్ని తగ్గించి అతి సామాన్యుడిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వ్యవహరించాడు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని తన ఆధార్ కార్డు నవీకరణ కోసం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆధార్ కేంద్రానికి వెళ్ళారు. అప్పటికే అక్కడ ఉన్న ప్రజలు ఆధార్ నవీకరణ కోసం తమ ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే సంబంధిత జిల్లా ఆధార్ కేంద్ర అధికారితో మాట్లాడి, తను నవీకరణ చేయించుకోకుండానే వెనుదిరిగి సామాన్య ప్రజలకు ముందుగా అవకాశం కల్పించారు. జిల్లా అధికారి తక్షణమే ఒక మొబైల్ ఆధారిత ఆధార్ సెంటర్ ను తాత్కాలికంగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు.

# విద్యార్థిని పై అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుని పై పోక్సో కేసు నమోదు చేయాలి

**- పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి**

**- ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ యాదవ్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 03(తీన్మార్ న్యూస్): పట్టణంలోని బ్రిల్లియంట్ గ్రామర్ హైస్కూల్ లోని పదవ తరగతి చదువుతున్న మైనర్ విద్యార్థి కి అసభ్యంగా మెసేజ్ లు పెట్టి, లైంగికంగా వేదిస్తున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు బి.సంజయ్ (గెస్ట్ టీచర్) పై పోక్సో కేసు నమోదు చేయాలని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఉపాధ్యాయుడు, విద్యార్థినిని పరీక్షల్లో ఎక్కువ మార్కులు రాకుండా చేస్తానని బెదిరిస్తూ, తనతో చాటింగ్ చేయాలని, తనను ప్రేమించాలని, అసభ్యంగా మెసేజ్ లు పంపిస్తూ వేధిస్తున్నాడని ఆయన అన్నారు. పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ టైం లో సబ్జెక్ట్ టీచర్ తప్ప, సిబ్బంది ఎవ్వరూ లేకుండా స్టడీ అవర్స్ నిర్వహించడం, పాఠశాలలో సీసీ కెమెరాలు లేకపోవడం, యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన అన్నారు. పాఠశాల యాజమాన్యం పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని, జిల్లా కలెక్టర్లను ఆయన కోరారు. విద్యార్థినిని వేధింపులు గురిచేసిన ఉపాధ్యాయుడు, ప్రస్తుతం పాఠశాలలో గెస్ట్ టీచర్ గా పనిచేస్తున్నాడని, సంజయ్ గతంలో కూడా పలు పాఠశాలల్లో లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటనలకు పాల్పడినట్లు తెలుస్తోందని, సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.



జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ యాదవ్

# హెచ్ పీ సి ఎల్, పైప్ లైన్ ఘట్కేసర్ వారి సహాయం



**- రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ అందజేత**

రామన్నపేట, జనవరి 03(తీన్మార్ న్యూస్): ప్రముఖ సంస్థ అయినా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైప్ లైన్ ఘట్కేసర్ వారు రామన్నపేట యందు ఉన్న గవర్నమెంట్ ఆసుపత్రికి రెండు యూనిట్స్ ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్పిసిఎల్ ఆఫీసర్ నాగ అయ్యప్ప, రామన్నపేట ఆస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ బి. వీరన్న మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ బి వీరన్న ప్రతి సంవత్సరం హెచ్పిసిఎల్ ఏదో ఒక రూపంలో సహాయం చేయడాని గుర్తించి అభినందించారు. గతంలో హెచ్పీసీఎల్ చేసిన పలు సహాయాలను కూడా గుర్తించుకుని అభినందించారు.

# మేడారం జాతరకు ఫ్రీ బస్సులు లేవట. స్పెషల్ బస్సులు లేవట..!!

**- మార్పు ఇదేనేమో అంటున్న జనం..**

**జాతర్లలో మహిళలకు ఉచిత ప్రయాణం బంద్**

**స్పెషల్ బస్సులు నడపాలని అధికారులకు ఆదేశాలు!**

**ఉచిత ప్రయాణం దూరం చేసేందుకు సర్కారు వ్యూహం**

హైదరాబాద్, జనవరి 3: మేడారం జాతరకు ఆర్టీసీ ప్రయాణికులకు చార్జీల మోత మోగనున్నది. సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా పూర్తిగా స్పెషల్ బస్సులనే నడుపాలని ప్రభుత్వం ఆర్టీసీ అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. తద్వారా మహాలక్ష్మి పథకం కింద బస్సుల్లో మహిళలకు కల్పిస్తున్న ఉచిత ప్రయాణాన్ని దూరం చేసేందుకు వ్యూహం రచించింది. జనవరిలో సం క్రాంతి పండుగ, ఫిబ్రవరిలో సమ్మక్క-సారలమ్మ జాతల నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో లక్షలాది మంది మహిళలు ప్రయాణం చేసే అవకాశం ఉన్నది. అదే జరిగితే నష్టం తప్పదనే భయం ప్రభుత్వంలో నెలకొన్నది. దీంతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌ల స్థానంలో ప్రత్యేక బస్సులను నడిపించి చార్జీలు వసూలు చేయాలని ఆర్టీసీని ఆదేశించినట్టు తెలుస్తున్నది.

మహిళల ఉచిత ప్రయాణానికి ఎసరు

మహాలక్ష్మి పథకం అమలులో టీఎస్ఆర్టీసీ అధికారులకు రోజుకో కొత్త అనుభవం ఎదురవుతున్నది. బస్సుల్లో ఉచిత ప్రయాణం కార్యక్రమం అమలుకు ముందు నిత్యం రూ.11 కోట్ల నుంచి రూ. 18 కోట్ల ఆదాయం వచ్చేది. ప్రస్తుతం బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంతో ఆక్యుపెన్సీ పెరిగినా, ఆదాయం భారీగా పడిపోయింది. రోజు సంస్థ ఆదాయం రూ.7 కోట్ల నుంచి రూ.9 కోట్లకు పడిపోయింది.

ప్రభుత్వం ఇస్తామని చెప్తున్న రీయింబర్స్‌మెంట్ చెల్లించే వరకూ ఈ భారాన్ని ఆర్టీసీ భరించాల్సి ఉన్నది. ఈ క్రమంలో సమక్క-సారలమ్మ జాతర నేపథ్యంలో లక్షల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తే ఆర్టీసీ నిండా మునిగే ప్రమాదమున్నది. ఈ నేపథ్యంలో మహిళల ఉ




చిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం చెక్ పెట్టే దిశగా అడుగులు వేస్తున్నది. పల్లెవెలుగు, ఆర్టీసీ బస్సులను తగ్గించి పూర్తిస్థాయిలో స్పెషల్ బస్సులను నడిపించాలని ఆర్టీసీని ఆదేశించినట్టు సమాచారం.

ఇప్పటికే రవాణాశాఖ మంత్రి ఆర్టీసీ అధికారులతో చర్చించినట్టు తెలిసింది. స్పెషల్ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి లేదని ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఉండదని భావిస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రభుత్వం వ్యూహాత్మకంగా బస్సుల్లో మహిళ ఉచిత ప్రయాణాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తున్నదని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పొరుగు రాష్ట్రాల బస్సులపై ప్రభావం

మహాలక్ష్మి పథకంతో టీఎస్ఆర్టీసీ బస్సులు కిటకిటలాడుతున్నా.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల బస్సులపై ఈ ప్రభావం కనిపిస్తున్నది. తెలంగాణకు వచ్చివెళ్లే ఆయా రాష్ట్రాల బస్సుల్లో సీట్ల భర్తీ నిష్పత్తి (ఓఆర్)లో తగ్గుదల కనిపిస్తున్నట్టు అధికారులు చెప్తున్నారు. అదే సమయంలో టీఎస్ఆర్టీసీ సూపర్ లగ్జరీ, ఏసీ బస్సుల్లోనూ ప్రయాణికులు తగ్గారు. హైదరాబాద్ నుంచి ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లే టీఎస్ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర చిరునామాతో గుర్తింపు కార్డులు ఉన్న మహిళలు రాష్ట్ర సరిహద్దుల వరకు ఫ్రీగా ప్రయాణించి.. అక్కడి నుంచి చార్జీలు చెల్లిస్తున్నారు. దీంతో ఆయా రాష్ట్రాల బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య తగ్గిందని అక్కడి అధికారులు భావిస్తున్నారు. కాగా, అంతర్రాష్ట్ర బస్సుల్లోనూ మ హిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలనే డిమాండ్ పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో సర్కార్ తాజా నిర్ణయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# కానిస్టేబుల్ రాజేష్ కుటుంబానికి చెక్కు అందజేత



మామునూర్, జనవరి 03 (తీన్మార్ న్యూస్): నాలుగో బెటాలియన్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న గూడెల్లి రాజేష్ (పిసి- 493) విధి నిర్వహణలో మరణించడం జరిగింది. దివంగత కానిస్టేబుల్ కుటుంబానికి కార్పస్ ఫండ్ ద్వారా విడుదలైన 50 వేల రూపాయలను మృతుని భార్య గూడెల్లి గౌతమికి చెక్కును కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి అందించడం జరిగింది. ఈ సందర్భంగా దివంగత కానిస్టేబుల్ కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని శాఖ పరంగా అన్ని రకాలుగా కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు జయరాం, రాంబాబు, వేణుగోపాల్ రెడ్డి, ఆర్ ఐ దయాశీల, ఏవో మహమ్మద్ ఖాన్, మినిస్ట్రీయల్ స్టాప్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు సోమయ్య పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం



**- పాల్గోన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

ఇబ్రహీంపట్నం, జనవరి 03 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని అబ్దుల్లాపూర్ మెట్ గ్రామం కవాడిపల్లీ, ఇనామ్ గూడ గ్రామాలలో బుధవారం ఉదయం నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ మహెూత్సవానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజల లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి ఇరుముడి పూజ మహెూత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం లో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు వివిధ గ్రామాల అయ్యప్ప స్వామి భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

**- అంబేద్కర్ కొందరివాడు కాదు..అందరివాడు**

**- చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి**

**- ఆకట్టుకున్న అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన**

చేవెళ్ల: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పై సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల పట్ల వివక్షను రూపుమాపాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. అంబేద్కర్ జీవిత విశేషాలు, ఆశయాలు, లక్ష్యాలను నేటి తరానికి తెలియజేయడం కోసం నాటక ప్రదర్శన నిర్వహించడం చాలా సంతోషదగ్గ విషయమన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషిని నాటక రూపంలో ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ప్రపంచం గర్వించదగ్గ మహామేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను సమాజంలోని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా, ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. అంబేద్కర్ కొందరివాడు కాదనీ, అందరివాడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి



ఎదగాలని సూచించారు. ఈ కార్య క్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, కేవీపీఎస్ జిల్లా కార్య దర్శి బోడ సామిల్, సీనియర్ పాత్రికేయులు బ్యాగరి గోపాల్, చేవెళ్ల అంబేద్కర్ యువ జన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, సీఐటీయూ డివిజన్ ఇన్‌చార్జి అల్లి దేవేం దర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ ఇన్‌చార్జి అరుణ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ అధికారులు మాధవి, సురేష్, జయప్రద, పాండు, ప్రభు త్వ పాఠశాల ఉపాధ్యాయుడు సుధాకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, పామేన ఉప సర్పంచ్ బ్యాగరి విజరు, నాయకులు కొజ్జంకి సత్యనారాయణ, మల్కాపూర్ రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు

అకట్టుకున్న అంబేద్కర్ నాటక ప్రదర్శన

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రపై సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన చూపురులను ఆకట్టుకుంది. అంబేద్కర్ చిన్ననాటి నుంచి చదువుల్లో పడ్డ కష్టాలు, ఉన్నత స్థాయికి ఎదిగిన విజయాలను కండ్లకు కట్టినట్టు చూపించారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**- తెలిపిన కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, జనవరి 03 (తీన్మార్ న్యూస్): ప్రజానాయకుడు, రైతుబిడ్డ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి-అనసూయ దంపతులను కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి బుధవారం రోజు ఉదయం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ 2024లో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుసంపన్నంగా జీవించాలని పంటలు సమృద్ధిగా పండి రైతుల ఇండ్లలో వెలుగులు విరజిమ్మాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాగ్నిజెంట్ సంస్థ.. హైదరాబాద్, చెన్నై నగరాల్లో
# ఆస్తులు అమ్ముకోనుందా..?

హైదరాబాద్: టాప్ టెక్ కంపెనీల్లో ఒకటైన కాగ్నిజెంట్ అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నది. సాధారణంగా కాస్ట్ కటింగ్ పేరిట టెక్ కంపెనీలు ఉద్యోగాల్లో కోత విధిస్తూ ఖర్చును తగ్గించుకుంటాయి. అయితే, కాగ్నిజెంట్ మాత్రం ఉద్యోగాల్లో కోత విధించడంతోపాటు ఆస్తులను కూడా విక్రయించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సంస్థ హైదరాబాద్, చెన్నైలోని తన ఆస్తులను విక్రయించడానికి సిద్ధంగా ఉందని కొన్ని మీడియా కథనాల చెబుతున్నాయి. మీడియా కథనాల ప్రకారం.. రెండేళ్లలో రూ.3,300 కోట్లను ఆదా చేసే లక్ష్యంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. హైదరాబాద్ గచ్చిబౌలిలోని 10 ఎకరాల క్యాంపస్‌ను, చెన్నై సిరుసేరిలోని 14 ఎకరాల క్యాంపస్‌ను విక్రయించాలని కాగ్నిజెంట్ యోచిస్తున్నట్లు సమాచారం. రీస్ట్రక్చరింగ్‌లో భాగంగా కాగ్నిజెంట్ తన వర్క్‌స్పేస్‌ను తగ్గించుకుని, వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయడానికి హైబ్రిడ్ వర్క్ కల్చర్‌ను ఎంచుకుంది. టెక్ కంపెనీలు మారుతున్న వర్క్‌కల్చర్‌కు అనుగుణంగా హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను




అనుసరిస్తున్నాయి. వివిధ నగరాల్లోని కార్యకలాపాలను ఏకీకృతం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే కాగ్నిజెంట్ ఈ చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. అయితే కాగ్నిజెంట్ మాత్రం ఈ వార్తలపై ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

## ఇన్ఫోసిస్ కీలక నిర్ణయం.. ఉద్యోగులు వారంలో
# 3 రోజులు ఆఫీసుకు రావాల్సిందే




దేశంలోనే రెండో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానానికి స్వస్తి పలకాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఉద్యోగులు ఇకపై వారంలో మూడు రోజులు ఆఫీసుకు రావాలని ఆదేశించింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఈ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇప్పటికే సంబంధిత విషయంపై ఉద్యోగులకు అంతర్గత ఈ-మెయిల్ ద్వారా తెలియజేసింది. 'దయచేసి వారంలో కనీసం 3 రోజులైనా ఆఫీసులకు రండి. అతి త్వరలోనే ఇది తప్పనిసరి కానుంది' అని ఉద్యోగులకు ఇచ్చిన సందేశంలో ఇన్ఫీ పేర్కొంది. కాగా, కరోనా మహమ్మారి కారణంగా 2020 ఏడాది పలు ఐటీ సంస్థలు తమ ఉద్యోగులకు ఇంటి నుంచి పనిచేసే వెసులుబాటు కల్పించిన విషయం తెలిసిందే. మహమ్మారి వ్యాప్తి పూర్తిగా అదుపులోకి రావడంతో కొన్ని సంస్థలు హైబ్రిడ్ పద్ధతిని అవలంభిస్తున్నాయి. వారానికి కనీసం రెండు, మూడు రోజులైనా కార్యాలయాలకు వచ్చి పనిచేయాల్సిందేనని స్పష్టం చేస్తున్నాయి. టీసీఎస్, విప్రో వంటి టాప్ సంస్థలు ఇప్పటికే ఉద్యోగుల్ని ఆఫీసుకు వచ్చి పనిచేయాలని సూచించాయి. ఇన్ఫోసిస్ కూడా ఇటీవలే తమ ఉద్యోగులకు ఇలాంటి సూచనే చేసింది. మిడ్ లెవల్ మేనేజర్లు, ప్రాజెక్ట్ హెడ్‌లు, ఎంట్రీ లెవల్ ఉద్యోగులు నెలలో 10 రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు రావాలని స్పష్టం చేసింది. 'రిటర్న్ టు ఆఫీస్ విధానం, హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను బలోపేతం చేసే దిశగా.. ఉద్యోగుల్ని నెలలో కనీసం 10 రోజులు ఆఫీసుకు వచ్చి పనిచేయాల్సిందిగా కోరుతున్నాం. 2023, నవంబర్ 20 నుంచి ఇది అమల్లోకి వస్తుంది' అని ఇన్ఫీ వైస్‌ప్రెసిడెంట్స్ నుంచి ఉద్యోగులకు మెయిల్ ద్వారా సమాచారం అందింది. ఇప్పుడు మాత్రం వారానికి మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు రావాల్సిందే నని పేర్కొంది.

## 75 శాతం ఆన్‌లైన్
# లావాదేవీలు క్రెడిట్ కార్డుల ద్వారానే

దేశంలో ఆన్‌లైన్ లావాదేవీలు పెరుగుతున్నాయి. కార్డుల ద్వారా జరుగుతున్న చెల్లింపులు పెరుగుతున్నాయి. సాధారణంగా షాపుల్లో చేస్తున్న కొనుగోళ్లలో కూడా ఆన్‌లైన్ చెల్లింపులు భారీగానే ఉంటున్నాయి. 75 శాతం ఆన్‌లైన్ లావాదేవీల్లో క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. దీనిపై ఇటీవల కోటక్ ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్ ఒక నివేదికను వెలువరించింది. దీని ప్రకారం దేశంలో ఆన్‌లైన్ ద్వారా జరిగే కొనుగోళ్లలో మూడింట రెండు వంతులు క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లిస్తున్నారు. డెబిట్ కార్డుల ద్వారా జరిపే చెల్లింపులు మూడింట ఒక వంతుగా ఉంటున్నాయి. ఆఫ్‌లైన్‌లో జరుగుతున్న చెల్లింపుల్లో 50 శాతం క్రెడిట్ కార్డుల ద్వారానే జరుగుతున్నాయి. చెల్లింపుల్లోయూపీఐ కింగ్‌గా ఉన్నప్పటికీ, ఆన్‌లైన్ చెల్లింపుల్లో మాత్రం క్రెడిట్ కార్డుల వాటా ఎక్కువగా ఉంది. దేశంలో పశ్చిమ ప్రాంతం, దక్షిణ భారత్‌లో క్రెడిట్ కార్డుల ఆధిపత్యం ఎక్కువగా ఉంది. 2019-20నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో 75 నుంచి 80 శాతం క్రెడిట్ కార్డులు ఈ రెండు ప్రాంతాల్లోనే జారీ అయ్యాయి. ఎస్‌బీఐ కాకుండా మిగిలిన బ్యాంక్‌లు జారీ చేస్తున్న క్రెడిట్ కార్డులు సంవత్సరానికి 18 శాతంగా ఉన్నాయి. కార్డుల జారీ, వాటి ద్వారా జరుగుతున్న వ్యయంలో వృద్ధి 20-25 శాతం ఆరోగ్యకరంగానే ఉందని ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. బ్యాంక్‌లు తమ కస్టమర్లకు అధిక పరిమితి ఉన్న కార్డులను జారీ చేస్తున్నాయి. దీని వల్ల ఆయా కస్టమర్లు ఈ కార్డుల ద్వారా చేస్తున్న వ్యయాలు పెరుగుతున్నాయి. చెల్లింపులు కూడా అదే రీతిలో ఉంటున్నాయి. 25 వేల కంటే తక్కువ పరిమితితో జారీ చేస్తున్న క్రెడిట్ కార్డుల ద్వారా జరుగుతున్న వ్యయాలు 3 శాతంగా ఉంటున్నాయి. మొత్తం క్రెడిట్ కార్డుల్లో 25 వేల నుంచి 2 లక్షల రూపాయల పరిమితి వరకు ఉన్నవి 60 శాతంగా ఉన్నాయి. కోవిడ్




తరువాత ఎక్కువ పరిమితి ఉన్న క్రెడిట్ కార్డుల జారీ పెరిగింది. అదే సమయంలో తక్కువ పరిమితి ఉన్న కార్డుల జారీ తగ్గింది. ఖర్చు చేయడంలోనూ ఇదే తరహా ధోరణి కనిపిస్తుంది. మొత్తంగా చూస్తే కార్డుల వృద్ధి విషయంలో కొంతమేర నెమ్మదించాయి. 35-40 శాతం వృద్ధి బహుళ నిలకడలేనిదని అంగీకరిస్తున్నామని, తక్కువ పరిమితి ఉన్న క్రెడిట్ కార్డుల వృద్ధి క్షీణిస్తుందని కోటక్ ఇనిస్టిట్యూషన్ ఈక్విటీస్ సీఎఫ్‌ఏ ఎంబీ మహేష్ అభిప్రాయపడ్డారు. ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డుల వినియోగం పెరగడానికి ఈయా కార్డులు ఇస్తున్న ఆఫర్లు, ట్రావెల్ మైల్స్, క్యాష్ బ్యాక్, రివార్డ్స్, అంగీకార స్థాయి అధికంగా ఉండటం, విదేశీ మారక ద్రవ్యం రేట్లు, ఎక్కువ వ్యయ పరిమితి వంటి అంశాలు దోహదం చేస్తున్నాయని వీసా ట్రావెల్ ఇంటర్నేషనల్ స్టడీ నివేదిక 2023 పేర్కొంది. 99 శాతం మంది ఇండియన్ ట్రావెలర్స్ క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులు చేసేందుకు మొగ్గు చూపుతున్నారని ఈ నివేదిక తెలిపింది. కార్డులు క్రాస్ బోర్డర్ చెల్లింపులను తేలిక చేయడం వల్లే వీటి వినియోగం గణనీయంగా పెరుగుతున్నాయి.

# అమ్మకాల్లో స్కార్పియో జోరు.. 89% పెరిగిన సేల్స్..



భారత కార్ల మార్కెట్‌లో మధ్య భారీ పోటీ నడుస్తోంది. కొన్ని నెలలుగా టాటా, మహీంద్రా వాహనాల విక్రయాలు భారీగా పెరిగాయి. కాగా, మహీంద్రా కంపెనీ నుంచి స్కార్పియో అమ్మకాలు బాగా పెరిగాయి. గత నెల (నవంబర్) మహీంద్రా స్కార్పియో 12,185 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. ఇదే కాలంలో హ్యుందాయ్ క్రెటా 11,814 యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. క్రెటాపై స్కార్పియో ఆధిక్యం స్వల్పంగానే ఉంది, అయితే సేల్స్ గణాంకాలలో స్కార్పియో క్రెటాను ఓడించడం ఇదే మొదటిసారి. గతేడాది 2022 నవంబర్ లో స్కార్పియో విక్రయాలు 6,455 యూనిట్లు మాత్రమే. ఈ క్రమంలో ఈ %బాఖు% అమ్మకాలు నవంబర్ 2023లో 89% పెరిగాయి. స్కార్పియో గురించి మాట్లాడితే, కంపెనీ స్కార్పియో క్లాసిక్, స్కార్పియో-ఎన్‌లను ఈ రేంజ్‌లో విక్రయిస్తోంది. మహీంద్రా తాజాగా తన వాహనాల బుకింగ్ డేటాను విడుదల చేసింది. కంపెనీ ఓపెన్ బుకింగ్ 2.86 లక్షల యూనిట్ల వాహనాలకు ఉంది, వీటిలో అత్యధిక సంఖ్యలో మహీంద్రా స్కార్పియో %బాఖు% ఉంది. మహీంద్రా స్కార్పియోకే కాకుండా బొలెరో ఎస్‌యూవీకి కూడా భారీ డిమాండ్ ఉంది. బొలెరో గురించి మాట్లాడితే, ఈ చౌకైన 7-సీటర్ కారు ఆల్టో కంటే ఎక్కువగా అమ్ముడవుతోంది. గత నెలలో బొలెరో అమ్మకాలు 17% పెరిగాయి. అదే సమయంలో, దాని మొత్తం అమ్మకాలు 9,333 యూనిట్లుగా నమోదయ్యాయి. బొలెరో విక్రయాల పరంగా మారుతి యొక్క హైబ్రిడ్ %బాఖు% గ్రాండ్ విటారాను దాటింది. గ్రాండ్ విటారా 7,937 యూనిట్లు సేల్ అయ్యాయి. కంపెనీ ప్రకారం, స్కార్పియో సగటు అమ్మకాలు 17,000 యూనిట్లు, బొలెరో 9,000 యూనిట్లు. నవంబర్ 2023లో మహీంద్రా నెలకు సగటున 51,000 యూనిట్ల బుకింగ్‌ను పొందింది. మహీంద్రా గత ఏడాది 1 లక్ష యూనిట్ల బొలెరోను అమ్మింది. కంపెనీకి చెందిన బెస్ట్ సెల్లింగ్ కారు ఇది, నగరాలతో పాటు గ్రామాల్లోని కొనుగోలుదారులకు కూడా ఇది చాలా ఇష్టం. బొలెరో మొదటి తరం 2000లో ప్రారంభమైంది. ఇప్పటివరకు 14 లక్షలకు పైగా యూనిట్లు సేల్ అయ్యాయి. మహీంద్రా బొలెరో ధర రూ.9.78 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. దీని టాప్ వేరియంట్ ధర రూ.10.79 లక్షల (ఎక్స్-షోరూమ్ ఢిల్లీ) వరకు ఉంది. డిసెంబర్ నెలలో కంపెనీ ఉత్పత్తి తగ్గుదలని కూడా నమోదు చేసింది. స్టీల్ కొరత కారణంగా నెలాఖరులో ఉత్పత్తి తగ్గిందని కంపెనీ తెలిపింది.

## కుందేళ్ల పెంపకంతో అదిరిపోయే లాభాలు..
# పెంపకం విషయంలో ఆ తప్పులు చేస్తే ఇక అంతే..!

ప్రస్తుత రోజుల్లో యువత ఉద్యోగం కంటే వ్యాపారమే మేలని భావిస్తున్నారు. ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు వచ్చే వ్యాపారాల కోసం అన్వేషిస్తూ ఉన్నారు. ముఖ్యంగా భారతదేశం వ్యవసాయ సంబంధిత దేశంతో పాటు అధిక జనాభా ఉన్న దేశం కావడంతో కొంత మంది వ్యవసాయ సంబంధిత వ్యాపారాలను ఎంచుకుంటున్నారు. అయితే ఇటీవల కాలంలో కుందేళ్ల పెంపకం అనేది బాగా ప్రాచుర్యం పొందింది. కుందేళ్లు ఇతర వ్యవసాయ జంతువులతో చాలా పోలికలను పంచుకోవు. కుందేళ్లను పెంపకంలో రైతులు చాలా శ్రద్ధ అవసరం. గృహనిర్మాణం, దాణా, సంతానోత్పత్తి, పెంపకం చేసిన కుందేళ్ళను విక్రయించడం మధ్య పొరపాట్లు చేసేందుకు చాలా అవకాశం ఉంది. అనుభవజ్ఞులైన కుందేలు రైతులు, సంరక్షకులు కుందేలు పెంపకానికి సంబంధించి వివరాలను తెలుసుకుందాం. కుందేళ్ల రైతులు ఎక్కువగా కుందేళ్లను మాంసం రూపంలో అమ్మకాల కోసం పెంచుతూ ఉంటారు. అయితే కుందేళ్ల పెంపకంలో పంజర నిర్మాణం అనేది చాలా కీలకం. ముఖ్యంగా కొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించేవారు అనుభవజ్ఞులైన కుందేలు రైతుల నుంచి వివరాలను తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రైతులు కుందేళ్ల స్వభావాన్ని, ప్రవర్తనను అర్థం చేసుకోవడం మంచిది. తుది ఉత్పత్తిని నిర్ధారించడానికి వాటిని ఏయే రకాలు మాంసం రూపంలో అమ్మకాలకు అనువైనవో తెలుసుకోవాలి. ప్రతి కుందేలు రైతు మీ కుందేళ్లను ఆరుబయట పెంచకూడదని సూచిస్తారు. బయట ఉంచినప్పుడు కుందేళ్లు తరచుగా, చాలా సులభంగా తప్పించుకుంటాయి. అదనంగా అవి కుక్కలు, పాములు, ఎలుకలు బారిన పడి గాయాల పాలవుతాయి. ఆరుబయట పురుగులు, ఈగలు వంటి వాటి ద్వారా తెగుళ్ల బారిన పడే అవకాశం ఉంది. పంజరాన్ని ఏర్పాటు చేస్తున్నప్పుడు మీ ప్రాంతంలోని స్వభావాలను అర్థం చేసుకోవాలి. మీరు ఓపెన్ టాప్‌తో బార్న్‌ని నిర్మించాలని ప్లాన్ చేస్తే మీరు ఎర పక్షులను పరిగణనలోకి తీసుకోవాలి. కుందేళ్ల నుంచి పిల్లులను దూరంగా ఉంచడానికి ఓపెన్ టాప్, ముళ్ల తీగలతో కూడిన బార్న్ కూడా సరిపోదు మొదటిసారిగా కుందేలు పెంపకందారులు ఎక్కువ బోనులను కొనుగోలు చేయకపోవడం, పంజరానికి



సంబంధించిన సరైన పరిమాణాన్ని ఎంచుకోరు. కుందేళ్లకు బోనులో నడవడానికి తగినంత స్థలం ఉందని నిర్ధారించుకోవాలి. ఒకే సమయంలో అనేక కుందేళ్ళను ఉంచడానికి మీకు తగినంత స్థలం అవసరమని గుర్తుంచుకోండి. కుందేళ్ళ అధిక బరువు ఉన్నప్పుడు వాటి పునరుత్పత్తి ఆరోగ్యం గణనీయంగా తగ్గుతుంది. అధిక బరువు ఉన్న కుందేళ్ళ పునరుత్పత్తి అవయవాల చుట్టూ కొవ్వు ఏర్పడటం ప్రారంభమవుతుంది. ఆడ కుందేలులో, ఫెలోపియన్ ట్యూబ్‌ల చుట్టూ ఉన్న కొవ్వు గుడ్డు గర్భాశయానికి వెళ్లకుండా నిరోధిస్తుంది మరియు దీని ఫలితంగా చిన్న లిట్టర్‌లు ఏర్పడతాయి.

ఇది ప్రసవాన్ని కూడా కష్టతరం చేస్తుంది ఎందుకంటే జనన కాలువ చుట్టూ కొవ్వు ఉంటుంది. కిట్‌లు పెద్ద పరిమాణంలో ఉంటాయి. ఇది కిట్లు, ఆడ కుందేలు మరణానికి దారి తీస్తుంది.

మొదటిసారి కుందేలు పెంపకందారులు తమ కుందేళ్ళకు సరైన పోషకాహారాన్ని పొందేందుకు కఠినమైన దాణా నియమావళిని ఉంచేలా చూసుకోవాలి. అతిగా తినడం కాకుండా కుందేళ్లకు సంబంధించిన సున్నితమైన జీర్ణక్రియ వారి ఆహారాన్ని అకస్మాత్తుగా మార్చినప్పుడు త్వరగా కలత చెందుతుంది. వారి ఆహారాన్ని గుళికలకు మార్చే ముందు, కూరగాయలు, ట్రీట్‌లను పరిచయం చేసే ముందు మీరు మీ వెట్‌తో మాట్లాడటం ముఖ్యం.


## స్టన్నింగ్ ఫీచర్స్‌తో వివో
# సరికొత్త స్మార్ట్‌ఫోన్.. ధర ఎంతంటే..

చైనా స్మార్ట్ ఫోన్ దిగ్గజ సంస్థ వివో తాజాగా గ్లోబల్ మార్కెట్లోకి కొత్త ఫోన్‌ను లాంచ్ చేసేందుకు సిద్ధమైంది. వివో ఎక్స్ సిరీస్‌లో భాగంగా డిసెంబర్ 14వ తేదీన గ్లోబల్ మార్కెట్లోకి తీసుకురానున్న ఈ ఫోన్‌ను త్వరలోనే భారత మార్కెట్‌లోకి లాంచ్ చేయనున్నారు. వివో ఎక్స్ 100 సిరీస్‌లో భాగంగా వివో ఎక్స్ 100, వివో ఎక్స్ 100 ప్రో పేర్లతో రెండు ఫోన్‌లను తీసుకొస్తున్నారు. ఈ స్మార్ట్ ఫోన్ ఫీచర్ల విషయానికొస్తే ఇందులో మీడియాటెక్ డైమెన్సిటీ 9300 ఎస్వోసీ చిప్ సెట్ ప్రాసెసర్‌ను అందించారు. ఇక ఈ స్మార్ట్ ఫోన్‌లో 120 వాట్స్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేసే బ్యాటరీని అందించారు. ఆండ్రాయిడ్ 14 ఆపరేటింగ్ సిస్టమ్‌తో ఈ ఫోన్ పని చేస్తుంది. చెన్ యీ బ్లాక్, స్టార్ ట్రయల్ బ్లూ, సన్ సెట్ ఆరేంజ్, వైట్ మూన్ లైట్ కలర్స్‌లో ఈ ఫోన్ అందుబాటులోకిరానుంది. స్క్రీన్ విషయానికొస్తే ఇందులో 6.78 ఇంచెస్‌తో కూడిన అమోఎల్ఈడీ డిస్‌ప్లేను అందించారు. 8టీ ఎల్టీపో కర్వ్‌డ్ డిస్‌ప్లే ఈ స్క్రీన్ సొంతం. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తో ఈ స్క్రీ



న్‌ను తీసుకొచ్చారు. వివోఎక్స్ 100 సిరీస్ ఫోన్‌లో ట్రిపుల్ కెమెరా సెటప్‌తో కూడిన రెయిర్ కెమెరాను అందించారు. 64 మెగాపిక్సెల్ జీస్‌పెరిస్కోప్ టెలిఫొటో కెమెరాను ఇవ్వనున్నారు. ఈ రెండు ఫోన్స్‌లో నూ 50 మెగపిక్సెల్ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరాను అందించారు. ధర విషయానికొస్తే వివో ఎక్స్ 100 రూ. 45,000 కాగా వివో ఎక్స్ 100 ప్రో ధర రూ. 57,000గా ఉండొచ్చని అంచనా.

## కియా అద్భుత సృష్టి.. కాంపాక్ట్
# ఎస్‌యూవీ విభాగంలో కియా సోనెట్



భారతదేశపు అగ్రశ్రేణి గ్రోత్ అడ్వైజరీ కంపెనీ అయిన ఫ్రాస్ట్ అండ్ సులివన్, తన యాజమాన్య మొత్తం వ్యయ బెంచ్మార్క్ విశ్లేషణను విడుదల చేసింది. కాంపాక్ట్ ఎస్ యూవీ విభాగంలో సోనెట్ అత్యంత తక్కువ నిర్వహణ ధరను కలిగి ఉందని ఈ విశ్లేషణ వెల్లడించింది. డీజిల్ మోడల్ నిర్వహణ ఖర్చు 14 శాతం తక్కువగా ఉండగా, సోనెట్ పెట్రోల్ మోడల్ ఈ విభాగం సగటు కంటే 16 శాతం తక్కువ నిర్వహణ ఖర్చుతో దీన్ని మరింత ముందుకు తీసుకువెళుతుంది. సోనెట్ డీజిల్ మోడల్ డబ్బుకు తగిన పూర్తి విలువ ప్యాకేజీతో విభాగంలో అగ్రస్థానంలో ఉందని విశ్లేషణ వెల్లడించింది. డీజిల్ మోడల్ యాజమాన్యం మొత్తం ఖర్చు సెగ్మెంట్ సగటు కంటే 10 శాతం తక్కువగా ఉంది. ఇది దీన్ని ఈ విభాగంలో ఉత్తమ మైనదిగా చేస్తుంది, సెగ్మెంట్ సగటు కంటే 4 శాతం తక్కువ టిసిఓతో పెట్రోల్ వేరియంట్ రెండవ ఉత్తమమైనదిగా నిలిచింది. ఈ విభాగంలో ఉత్తమమైన దానికి దగ్గరగా ఉంటోంది. ఇంకా, రెండు మోడళ్ల రెసిడ్యుయల్ విలువ సెగ్మెంట్ సగటు కంటే 3 శాతం ఎక్కువగా ఉందని విశ్లేషణ సూచించింది. సోనెట్‌కు వ్యతిరేకంగా 5 పెట్రోలు, 3 డీజిల్ పోటీ నమూనాలను యాజమాన్యం మొత్తం వ్యయాన్ని మూల్యాంకనం చేసే సమగ్ర విశ్లేషణను ఇది కలిగి ఉంటుంది, ఇందులో ప్రాథమిక సముపార్జన ఖర్చు, రెసిడ్యుయల్ విలువ, నిర్వహణ ఖర్చు, ఆర్థిక, బీమా ఖర్చులు, ఇంధన ఖర్చులు ఉంటాయి. ఇంకా, ఫ్రాస్ట్ ,సులివన్ ప్రతినిధి ఇలా వ్యాఖ్యానించారు, కాంపాక్ట్ ఎస్ యూవీ విభాగం యాజమాన్య ధోరణుల మొత్తం వ్యయాన్ని మేం విశ్లేషించాం. కియా సోనెట్ ఈ విభాగంలో అతి తక్కువ నిర్వహణ ఖర్చుతో డబ్బు కోసం అత్యంత విలువైన ప్రతిపాదనగా నిలిచింది. ఇది సవాలుతో కూడుకున్న విజయమని అన్నారు. కియా ఇండియా నేషనల్ హెడ్ సేల్స్, మార్కెటింగ్ మిస్టర్ హర్దీప్ సింగ్ బ్రార్ ఇలా వ్యాఖ్యానించారు. ఈ పరివర్తన అసాధారణమైన నాణ్యత, ఫీచర్లను అందించడమే కాకుండా మా కస్టమర్ల వ్యయ, ప్రభావ అదనపు ప్రయోజనంతో అసమానమైన యాజమాన్య అనుభవాన్ని పొందేలా చేయడంలో మా నిబద్ధతను చాటి చెబుతుంది.


## ఇన్‌స్టాగ్రామ్‌లో మరో కొత్త
# ప్రైవసీ ఫీచర్.. డేటా మరింత సేఫ్

ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారుల ప్రైవసీ కోసం మెటా యాక్టివిటీ ఆఫ్ ఫీచర్‌ను ప్రారంభించింది. మెటా 2021లో ఒక ప్రైవసీ పాలసీని ప్రవేశపెట్టింది. యూజర్స్ వాట్సాప్ డేటాను ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తమ భాగస్వామి కంపెనీలతో పంచుకోవచ్చు. ఈ డేటా వినియోగదారులకు పర్సనలైజ్డ్ యాడ్స్‌ను చూపడానికి ఉపయోగించబడుతుంది. కాగా, ఇప్పుడు వచ్చిన కొత్త అప్డేట్ తో ఈ మెటా యాక్టివిటీపై వినియోగదారులకు నియంత్రణను ఇచ్చింది కంపెనీ. అంటే వినియోగదారులు తమ డేటాను మెటా యాక్సెస్ చేయకూడదు అనుకుంటే వారు డేటాను తొలగించవచ్చు. అలాగే వారి ప్రత్యేక కార్యకలాపాలను కూడా డిస్‌కనెక్ట్ చేయవచ్చు. ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు తమ వ్యక్తిగత సమాచారాన్ని ఏదైనా ఇతర వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా సేకరించే ప్రక్రియను బ్లాక్ చేయవచ్చు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ప్రకటనలు, సమాచారాన్ని అందించడానికి కంపెనీలు ఈ సమాచారాన్ని ఉపయోగిస్తాయి.




ఒక రకంగా చెప్పాలంటే ఇది అగ్రెసివ్ మార్కెటింగ్ స్ట్రాటజీ. ఇందులో కుకీల సహాయంతో వినియోగదారుల సెర్చ్ హిస్టరీ ట్రాక్ అవుతుంది. వారికి ఏం ఇష్టమో కూడ తెలుస్తుంది.

# రెజ్లర్ల ఆందోళనతో కదిలిన అడ్‌హక్ కమిటీ




ఏడాదికాలంగా కుస్తీ పోటీలు లేక విలువైన కెరీర్ కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసనకు దిగిన జూనియర్ రెజ్లర్లకు భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అడ్ హక్ కమిటీ గుడ్ న్యూస్ చెప్పింది.
ఆరు వారాల్లో అండర్ –15, అండర్ – 20 నేషనల్ ఛాంపియన్‌షిప్స్ నిర్వహిస్తామని తెలిపింది. గ్వాలియర్ (మధ్యప్రదేశ్) వేదికగా ఈ పోటీలు ఉంటాయని అడ్‌హక్ కమిటీ చైర్మన్ భూపీందర్ సింగ్ బజ్వా ఓ ప్రకటనలో వెల్లడించారు. యువ రెజ్లర్లు ఈ పోటీలకు సన్నద్ధం కావాలని కోరారు. బుధవారం మధ్యాహ్నం దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద వందలాది యువ రెజ్లర్లు.. సీనియర్ రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా, సాక్షి మాలిక్‌లకు వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. ఈ ముగ్గురి వల్ల తమ కెరీర్‌లు ప్రమాదంలో పడ్డాయని ఆరోపిస్తూ వాళ్లు నిరసన చేపట్టారు. ఆ ముగ్గురూ ఒకవైపు ఉంటే దేశంలో రెజ్లర్లంతా మరోవైపు ఉన్నారని, రెజ్లింగ్ సమాఖ్య తమ గురించి కూడా ఆలోచించాలని నినదించారు.
గతేడాది డబ్ల్యూఎఫ్ఐ మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక ఆరోపణలు, ఆయనను అరెస్టు చేయాలని ఈ ముగ్గురితో పాటు మరికొందరు రెజ్లర్లు జంతర్ మంతర్ వద్ద జనవరి, ఏప్రిల్‌లో నిరసనకు దిగిన విషయం తెలిసిందే. 2023 మొత్తం రెజ్లర్ల నిరసనలు, డబ్ల్యూఎఫ్ఐపై నిషేధం కారణంగా ఆ ఏడాది అటు సీనియర్ గానీ ఇటు జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్స్ నిర్వహించలేదు. కొద్దిరోజుల క్రితమే అడ్‌హక్ కమిటీ.. ఫిబ్రవరి 2 నుంచి సీనియర్ నేషనల్ ఛాంపియన్స్ నిర్వహిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా జూనియర్, సబ్ జూనియర్ లెవల్‌లో కూడా నేషనల్స్ నిర్వహిస్తామని స్పష్టతనివ్వడం గమనార్హం. అడ్‌హక్ కమిటీ తాజా ప్రకటన ప్రకారం.. ఫిబ్రవరిలో సీనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ ముగిసిన తర్వాత జూనియర్ నేషనల్స్ మొదలయ్యే అవకాశముంది.

# బ్రిజ్ భూషణ్ గుండాలు మా అమ్మను బెదిరిస్తున్నారు : సాక్షి మాలిక్



భారత రెజ్లింగ్ సమాఖ్య రద్దుతో మొదలైన వివాదం ఇప్పట్లో సమసిపోయేలా లేదు. సాక్షి మాలిక్, భజ్‌రంగ్ పూనియా, వినేవ్ ఫోగట్ కు వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్, హర్యానాకు చెందిన కొందరు జూనియర్ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శనకు దిగారు. ఈ నేపథ్యంలో రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికిన సాక్షి .. మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేసింది. భూషణ్‌కు చెందిన గుండాలు కొందరు మా అమ్మను బెదిరిస్తున్నారని ఆమె మీడియా సమావేశంలో తెలిపింది. 'గత రెండు మూడు రోజులుగా బ్రిజ్ భూషణ్ గుండాలు బెదిరింపులకు పాల్పడుతున్నారు. మా అమ్మకు ఫోన్ చేసి వేధిస్తున్నారు. అంతేకాదు చాలామంది మా మా కుటుంబంలో ఒకరిపై కేసు పెట్టాలని అంటున్నారు. మా కుటుంబానికి, తోటి రెజ్లర్లకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే' అని బుధవారం ఢిల్లీలో సాక్షి వెల్లడించింది. భజ్‌రంగ్ పూనియా రెజ్లింగ్ సమాఖ్య కొత్త అధ్యక్షుడిగా బ్రిజ్ భూషణ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ డిసెంబర్ 21న గెలుపొందాడు. అతడి విజయానికి నిరసనగా స్టార్ రెజ్లర్ సాక్షి మాలిక్ కుస్తీని వదిలేసింది. మీడియా సమావేశంలో తన షూస్‌ను వదిలేస్తూ కన్నీటి పర్యంతమైంది. ఒలింపిక్ విజేత భజ్‌రంగ్ పూనియా తన పద్మశ్రీ అవార్డును తిరిగిచ్చేశాడు. మరో రెజ్లర్ వినేశ్ ఫోగట్ కూడా కర్తవ్య పథ్‌లో తన అవార్డులను వదిలేసింది.

# టాప్ 10లో కోహ్లీ.. ఆడకున్నా పంత్‌కు 12వ ర్యాంక్



భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ కొత్త ఏడాదిలో మరో మెట్టు ఎక్కాడు. ఈ స్టార్ బ్యాటర్ తాజాగా ప్రకటించిన ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. దక్షిణాఫ్రికా గడ్డపై తొలి టెస్టులో అర్ధ శతకంతో రాణించిన విరాట్ నాలుగు స్థానాలు ఎగబాకి 9వ ర్యాంక్‌లో నిలిచాడు. గత రెండేండ్లలో కోహ్లీకి ఇదే మెరుగైన ర్యాంక్ కావడం విశేషం. ఇక వికెట్ కీపర్ రిషభ్ పంత్ 12వ ర్యాంక్‌లో కొనసాగతున్నాడు. 2022లో కారు యాక్సిడెంట్ కారణంగా ఏడాదిపాటు ఆటకు దూరమైన పంత్ టాప్ 15లో ఒకడిగా నిలవడం గమనార్హం. మరోవైపు రోహిత్ శర్మ నాలుగు స్థానాలు దిగజారి 14వ ర్యాంక్‌తో సరిపెట్టుకున్నాడు. బంగ్లాదేశ్ సిరీస్‌లో నిలకడగా ఆడిన న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్, ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. పెర్త్ టెస్టులో రాణించిన ఆసీస్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా నాలుగో స్థానంలో, బాబర్ ఆజాం ఐదో స్థానంలో కొనసాగుతున్నారు. రవీంద్ర జడేజా, అశ్విన్
బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా ముగ్గురు భారత బౌలర్లు టాప్ 5లో నిలిచారు. సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ టాప్‌లో ఉండగా.. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా నాలుగో ప్లేస్‌లో ఉన్నాడు. సఫారీ గడ్డపై చెలరేగుతున్న పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐదో ర్యాంక్ దక్కించుకున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా అగ్రస్థానంలో, అశ్విన్ రెండో స్థానంలో కొనసాగుతుండగా.. బంగ్లాదేశ్ కెప్టెన్ షకిబుల్ హసన్ మూడో స్థానంలో నిలిచాడు. టీమిండియా యువ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ 291 రేటింగ్స్‌తో ఏదో స్థానంలో ఉన్నాడు.

# సఫారీల ఆట కట్టించిన సిరాజ్




భారత్ – దక్షిణాఫ్రికా మధ్య కేప్‌టౌన్ వేదికగా జరుగుతన్న రెండో టెస్టులో హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ నిప్పులు చెరుగుతున్నాడు. బంతి పడితే వికెట్ తీయడమే అన్నంత ధాటిగా సాగుతోంది అతడి విధ్వంసం. సఫారీ టాపార్డర్ మొత్తం సిరాజ్ పేస్‌కు దాసోహమంది. సిరాజ్ విజృంభణతో సఫారీలు 23.2 ఓవర్లలో 55 పరుగులకే ఆలౌట్ అయ్యారు. వికెట్ కీపర్ వెరీన్ (15) టాప్ స్కోరర్. సిరాజ్ ఆరు వికెట్లు పడగొట్టగా.. బుమ్రా, ముఖేష్ కుమార్ లకు తలా రెండు వికెట్లు దక్కాయి.
టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన సౌతాఫ్రికాకు నాలుగో ఓవర్లోనే సిరాజ్ షాకిచ్చాడు. సిరాజ్ వేసిన ఆ ఓవర్లో మార్క్‌రమ్ (2).. స్లిప్స్‌లో యశస్వి జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. సిరాజ్ తన తర్వాతి ఓవర్లో సఫారీ సారథి డీన్ ఎల్గర్ (4)ను బౌల్డ్ చేసి ఆ జట్టుకు డబుల్ స్ట్రోక్ ఇచ్చాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ట్రిస్టన్ స్టబ్స్ (3) ను బుమ్రా ఔట్ చేశాడు. పదో ఓవర్లో సిరాజ్.. వన్ డౌన్ బ్యాటర్ జోర్జి (2) ను పెవిలియన్ చేర్చాడు. ఫలితంగా దక్షిణాఫ్రికా.. 10 ఓవర్లలో 15 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది.
ఐదో స్థానంలో వచ్చిన బెడింగ్‌హమ్ (12) బుమ్రా వేసిన 11 వ ఓవర్లో రెండు బౌండరీలు కొట్టాడు. ఐదు ఓవర్ల పాటు వికెట్ల పతనాన్ని అడ్డుకున్న అతడిని సిరాజ్ ఔట్ చేశాడు. 16వ ఓవర్లో సిరాజ్ వేసిన రెండో బంతికి బెడింగ్‌హామ్.. జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఇదే ఓవర్లో సిరాజ్.. ఐదో బంతికి మార్కో జాన్సెన్ (0)ను కూడా పెవిలియన్‌కు పంపాడు. సిరాజ్‌కు ఇది ఐదో వికెట్. ఈ ఏడాది భారత్ తరఫున టెస్టులలో తొలి ఫైఫర్ సాధించిన బౌలర్‌గా సిరాజ్ నిలిచాడు. దక్షిణాఫ్రికాలో సిరాజ్‌కు ఇదే తొలి ఫైఫర్. మొత్తంగా మూడోవది. ఇక 18వ ఓవర్లో సిరాజ్.. వికెట్ కీపర్ వెరీన్ (30 బంతుల్లో 15) ను ఔట్ చేయడంతో సఫారీలు ఏడో వికెట్ కోల్పోయారు. తొలి ఓవర్ వేసిన ముఖేశ్ కుమార్.. కేశవ్ మహారాజ్ (3)ను ఔట్ చేయడంతో దక్షిణాఫ్రికా 8 వ వికెట్‌ను కోల్పోయింది. 11 బంతులాడి నాలుగు పరుగులు చేసిన బర్గర్‌ను బుమ్రా ఔట్ చేయగా ఎంగిడిని ముఖేశ్ కుమార్ పెవిలియన్ చేర్చడంతో సఫారీల కథ ముగిసింది. కేప్‌టౌన్ పిచ్‌పై సౌతాఫ్రికాకు టెస్టులలో ఇదే అత్యల్ప స్కోరు.

# వార్నర్‌కు గార్డ్ ఆఫ్ హానర్



తన సుదీర్ఘ కెరీర్‌లో ఆఖరి టెస్టు ఆడుతున్న డేవిడ్ వార్నర్ తొలి రోజే బ్యాటింగ్‌కు రావడంతో పాక్ ఆటగాళ్లు అతడికి గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు.
స్వదేశంలో పాకిస్తాన్‌తో జరుగుతున్న మూడో టెస్టులో భాగంగా వార్నర్ భావోద్వేగంగా క్రీజులోకి వచ్చాడు. కాగా ఈ టెస్టులో తొలి రోజు ఆస్ట్రేలియాదే ఆధిక్యం. సిడ్నీలో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్.. 77.1 ఓవర్లలో 313 పరుగులకు ఆలౌట్ అయింది. ఆసీస్ సారథి పాట్ కమిన్స్ ఐదు వికెట్లతో చెలరేగగా పాక్ బ్యాటర్లు మహ్మద్ రిజ్వాన్ (88), అఘా సల్మాన్ (53), ఆమీర్ జమల్ (82) లు రాణించారు.
వార్నర్.. వన్ లాస్ట్ టైమ్..
ఇదే తనకు చివరి టెస్టు అని ఇదివరకే డేవిడ్ వార్నర్ ప్రకటించగా పాక్‌ఆలౌట్ అవగానే వార్నర్.. ఖవాజాతో కలిసి క్రీజులోకి వస్తున్న క్రమంలో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (ఎస్‌సీజీ)లో ఉన్న ప్రేక్షకులు, సహచర ఆటగాళ్లు అందరూ అతడికి స్టాండింగ్ ఓవియేషన్ ఇచ్చారు. వార్నర్ కూడా డగౌట్ నుంచి వస్తూనే తన మిత్రుడు, దివంగత ఫిల్ హ్యూగ్స్‌ను తలుచుకుంటూ బౌండరీ లైన్ దగ్గరకు వచ్చాడు. బౌండరీ లైన్ వద్ద ఉస్మాన్ ఖవాజాను హగ్ చేసుకుని క్రీజు వైపు కదిలాడు. పిచ్ దగ్గరకు వచ్చే క్రమంలో పాక్ ఆటగాళ్లు కూడా ఇరువైపులా నిల్చుని వార్నర్‌కు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. మ్యాచ్‌కు ముందు వార్నర్.. తన ముగ్గురు కూతుళ్లతో కలిసి సిడ్నీ స్టేడియం మొత్తం కలియతిరిగాడు.
పాక్ ఇన్నింగ్స్ ముగిసిన తర్వాత ఆస్ట్రేలియా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఒక్క ఓవర్ మాత్రమే సాధ్యమైంది. స్పిన్నర్ సాజిద్ ఖాన్ వేసిన ఈ ఓవర్‌లో తొలి బంతినే వార్నర్.. కవర్స్ దిశగా బౌండరీ బాదాడు. మూడో బంతికి రెండు పరుగులు తీశాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్.. వికెట్ నష్టపోకుండా ఆరు పరుగులు చేసింది. వార్నర్ (6 బ్యాటింగ్), ఖవాజా (0 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

# ఫైఫర్‌తో చెలరేగిన కమిన్స్.. పాక్‌ను ఆదుకున్న రిజ్వాన్, జమల్



సిడ్నీ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న చివరి టెస్టులో ఆసీస్ మరోసారి రెచ్చిపోయింది. ఈ సిరీస్‌లో తమ ఆధిక్యాన్ని కొనసాగిస్తూ మూడో టెస్టులోనూ పాక్ పనిపట్టింది.
ఆసీస్ సారథి పాట్ కమిన్స్ ఈ ఏడాది టెస్టులలో ఐదు వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా ఘనత దక్కించుకున్నాడు. పాక్ వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్ (103 బంతుల్లో 88, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) తో పాటు లోయరార్డర్‌లో ఆల్ రౌండర్ అమీర్ జమల్ (97 బంతుల్లో 82, 9 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆదుకున్నారు. ఈ ఇద్దరూ రాణించడంతో పాక్.. 77.1 ఓవర్లలో 313 పరుగులు చేయగలిగింది.
డేవిడ్ వార్నర్ చివరి టెస్టు అయిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఈ నిర్ణయం తప్పు అని తెలియడానికి ఆ జట్టుకు పెద్దగా టైమ్ పట్టలేదు. పాకిస్తాన్ ఇన్నింగ్స్ రెండో బంతికే ఓపెనర్ అబ్దుల్లా షఫీక్‌ను మిచెల్ స్టార్క్ బలిగొన్నాడు. తొలి టెస్టు ఆడుతున్న యువ ఓపెనర్ సయీమ్ అయూబ్‌ను హెజిల్‌వుడ్ తన తొలి ఓవర్లో రెండో బంతికి ఔట్ చేశాడు. ఓపెనర్లిద్దరూ డకౌట్ అయ్యారు. అనంతరం క్రీజులోకి వచ్చిన కెప్టెన్ షాన్ మసూద్ (70 బంతుల్లో 35) కొద్దిసేపు క్రీజులో నిలిచాడు. బాబర్ ఆజమ్ (40 బంతుల్లో 26, 4 ఫోర్లు) మరోసారి విఫలమయ్యాడు. మిడిలార్డర్ బ్యాటర్ సౌద్ షకీల్ (5) కూడా బాబర్‌ను అనుసరించాడు. బాబర్, షకీల్‌లు కమిన్స్ బౌలింగ్‌లోనే పెవిలియన్ చేరారు. 96 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన దశలో రిజ్వాన్‌తో జతకలిసిన అఘా సల్మాన్ (67 బంతుల్లో 53, 8 ఫోర్లు) లు పాక్‌ను ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఆరో వికెట్‌కు 84 పరుగులు జోడించారు. అయితే కమిన్స్ పాక్‌ను మరోసారి దెబ్బతీశాడు. సెంచరీ దిశగా సాగుతున్న రిజ్వాన్‌ను ఔట్ చేయడంతో పాక్ మరోసారి తడబడింది. ఆ వెంటనే షకీల్, సాజిద్ ఖాన్ (15)కూడా పెవిలియన్ చేరారు. కానీ జమల్ మాత్రం పట్టుదలతో ఆడి ఆసీస్ పేస్ త్రయం (స్టార్క్, హెజిల్‌వుడ్, కమిన్స్)తో పాటు స్పిన్నర్ నాథన్ లియన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. 226కే 8 వికెట్లు కోల్పోయిన పాక్.. 313 పరుగులు చేయగలిగిందంటే అది జమల్ చలవే. చివరి వరుస బ్యాటర్ మీర్ హమ్జా (43 బంతుల్లో 7)తో కలిసి పదో వికెట్‌కు 133 బంతుల్లో 86 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఇందులో హమ్జా చేసినవి ఏడు పరుగులే కావడం గమనార్హం. ఆసీస్ బౌలర్లలో కమిన్స్‌కు ఐదు వికెట్లు దక్కగా స్టార్క్ రెండు వికెట్లు తీశాడు. హెజిల్‌వుడ్, లియాన్, మార్ష్‌లు తలా ఒక వికెట్ తీశారు.

# కేప్‌టౌన్‌లో రికార్డుల వర్షం




భారత్–దక్షిణాఫ్రికా జట్ల మధ్య రెండో టెస్టు మ్యాచ్ నేటినుంచి మొదలైంది. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ మైదానంలో జరుగుతోన్న ఈ మ్యాచ్‌లో భారత బౌలర్ల ధాటికి సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 55 పరుగులకే ఆలౌట్ అయింది. సిరాజ్ 6 వికెట్లతో బ్యాటర్లకు చుక్కలుచూపించాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ మొదలు పెట్టిన టీమిండయా రాసే సమయానికి 10 ఓవర్లకు ఒక వికెట్ కోల్పోయి 58 పరుగులు చేసింది. రోహిత్ 38, గిల్ 6 పరుగులతో క్రీజులో నిలిచారు. యశస్వి జైస్వాల్ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు.
కాగా, ఈ మ్యాచ్‌లో ఎన్నో రికార్డులు సృష్టించవచ్చు. ఈ రికార్డుల జాబితాలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పేర్లు కూడా చేరే అవకాశం ఉంది. ఎందుకంటే ఈ మ్యాచ్ ద్వారా టీమిండియా–దక్షిణాఫ్రికా ఆటగాళ్లు మొత్తం 7 రికార్డులు లిఖించే అవకాశం ఉంది. ఆ రికార్డులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. దక్షిణాఫ్రికాతో జరిగిన ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లి 50ం పరుగులు చేస్తే, సేనా దేశాలలో (దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) అత్యధిక 50ం స్కోర్లు సాధించిన సచిన్ టెండూల్కర్ రికార్డును సమం చేయవచ్చు. సేనా దేశాల్లో సచిన్ 74 సార్లు 50ం స్కోర్లు సాధించగా, కోహ్లీ 73 సార్లు 50ం స్కోర్‌లతో రెండో స్థానంలో ఉన్నాడు.
ఈ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ (1909) 91 పరుగులు చేసి దక్షిణాఫ్రికాపై 2000 పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ జాబితాలో చోటు దక్కించుకునే అవకాశం ఉంది. భారత యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ (994) టెస్టు మ్యాచ్‌ల్లో 1000 పరుగులు పూర్తి చేసేందుకు కేవలం 6 పరుగులు మాత్రమే కావాలి. టెస్టు క్రికెట్‌లో 500 వికెట్లు పూర్తి చేసేందుకు రవిచంద్రన్ అశ్విన్ (490)కు కేవలం 10 వికెట్లు కావాలి. అయితే, ఈ మ్యాచ్‌లో అశ్విన్ చోటు దక్కించుకోలేకపోయాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 550 వికెట్లు పూర్తి చేయడానికి రవీంద్ర జడేజా (548) రెండు వికెట్ల దూరంలో ఉన్నాడు.
దక్షిణాఫ్రికా పేసర్ మార్కో జాన్సెన్ (48) టెస్టుల్లో 50 వికెట్లు పూర్తి చేసేందుకు 2 వికెట్లు కావాలి. అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేసేందుకు దక్షిణాఫ్రికా పేసర్ లుంగి ఎన్‌గిడి (199)కు కేవలం ఒక వికెట్ మాత్రమే కావాలి.
రెండు జట్ల ప్లేయింగ్–11..
భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, ప్రసిద్ధ్ కృష్ణ.
దక్షిణాఫ్రికా: డీన్ ఎల్గర్ (కెప్టెన్), ఐడెన్ మార్క్‌రామ్, టోనీ డిజార్జ్, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్‌హామ్, కైల్ వేరియన్ (వికెట్ కీపర్), మార్కో యాన్సన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, లుంగి ఎన్‌గిడి, నాంద్రే బెర్గర్.
భారత టెస్టు జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యస్సావి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్ , జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), ప్రసిద్ధ్ కృష్ణ, అభిమన్యు ఈశ్వరన్.
దక్షిణాఫ్రికా టెస్ట్ జట్టు: డీన్ ఎల్గర్ (కెప్టెన్), డేవిడ్ బెడింగ్‌హామ్, నాంద్రే బెర్గర్, ఐడెన్ మార్క్‌రామ్, వియాన్ ముల్డర్, కగిసో రబడ, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెర్రెన్, టోనీ డి జోర్జి, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, లుంగీ ఎన్‌గిడి, కీగన్ పీటర్సన్, హంజా.

# ఎల్గర్‌కు ఫైనల్ టెస్ట్



భారత్ – దక్షిణాఫ్రికా మధ్య కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న కీలక టెస్టులో సఫారీ సారథి డీన్ ఎల్గర్ టాస్ నెగ్గాడు. తన కెరీర్‌లో ఆఖరి టెస్టు ఆడుతున్న ఎల్గర్ టాస్ గెలిచిన వెంటనే మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు.
భారత్ బౌలింగ్‌కు రానుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇదివరకే సెంచూరియన్ వేదికగా జరిగిన తొలి టెస్టులో సఫారీలు భారీ విజయం సాధించిన నేపథ్యంలో కేప్‌టౌన్‌లో గెలిస్తేనే భారత్ సిరీస్‌ను డ్రా చేసుకుంటుంది. మ్యాచ్ డ్రా అయినా లేక ఓడినా సిరీస్ సఫారీల సొంతం అవడం ఖాయం. సఫారీ సారథి డీన్ ఎల్గర్‌కు ఇది చివరి టెస్టు కావడంతో దక్షిణాఫ్రికా కూడా ఈ మ్యాచ్‌లో గెలిచి అతడికి ఘనమైన వీడ్కోలు చెప్పాలని భావిస్తున్నది.
ఇరుజట్లకూ కీలకంగా మారిన ఈ మ్యాచ్‌లో భారత జట్టులో రెండు మార్పులు జరిగాయి. శార్దూల్ ఠాకూర్, రవిచంద్రన్ అశ్విన్ స్థానంలో పేసర్ ముఖేష్ కుమార్, స్పిన్నర్ రవీంద్ర జడేజాలు తుదిజట్టులోకి వచ్చారు. సఫారీ జట్టులో బవుమా స్థానంలో ట్రిస్టన్ స్టబ్స్ అరంగేట్రం చేస్తున్నాడు. కొయెట్జ్ గాయపడటంతో అతడి స్థానంలో స్పిన్నర్ కేశవ్ మహారాజ్ జట్టులోకి వచ్చాడు.
కేప్‌టౌన్‌లో భారత్ ఇంతవరకూ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. గతేడాది కూడా భారత్‌కు ఇక్కడ పరాభవం తప్పలేదు. రెండో టెస్టుతో అయినా గెలిచి ఇక్కడ తొలి విజయం సాధించాలని భారత్ ఉవ్విళ్లూరుతున్నది. తొలి టెస్టులో బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో కూడా విఫలమైన టీమిండియా.. కేప్‌టౌన్‌లో ఏ మేరకు రాణిస్తుందో చూడాలి.
తుది జట్లు:
భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, ముఖేశ్ కుమార్ జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ
దక్షిణాఫ్రికా : ఎయిడెన్ మార్క్‌రమ్, డీన్ ఎల్గర్ (కెప్టెన్), టోనీ డి జోర్జి, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్‌హమ్, కైల్ వెరీన్, మార్కో జాన్సెన్, కేశవ్ మహారాజ్, కగిసొ రబాడ, నండ్రె బర్గర్, లుంగి ఎంగిడి

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**